# దాశరధి శతక పద్యాలు: (భక్త రామదాసు ప్రణీతము)

"శ్రీరామ రామేతి రమే రామే మనోరమే

సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే"

1) "శ్రీ రఘురామ చారు తులసీ దళ దామ శమ క్షమాది శృం

గార గుణాభిరామ త్రిజగన్నుత శౌర్య రమా లలామ దు

ర్వార కబంధ రాక్షస విరామ జగజ్జనకల్మషార్ణవో

త్తారక నామ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ"

భావము: సంపత్ప్రదమయిన రఘు మహారాజు జన్మించిన ఇక్ష్వాకు వంశములో జన్మించి, భద్రాచల క్షేత్రములో నివసించి ఉన్న దయా సముద్రుడవగు ఓ దశరథరామా, నీవు సుందరమైన తులసీదళమాలను ధరించినవాడవు, శాంతము, ఓర్పు అనే మనోహర గుణములు గలవాడవు. స్వర్గ, మర్త్య, పాతాళ లోకములలో పొగడబడిన పరాక్రమ లక్ష్మికి అలంకారమైనవాడవు. ఎదిరించడానికి సాధ్యంకాని కబంధుడనే

దుష్టరాక్షసుని సంహరించిన వాడవు. సముద్రమువంటి అపారమైన జనుల పాపాలను దాటింప జేసే సామర్థ్యము కలవాడవు.

~~~ కంచర్ల గోపన్న తన శతకాన్ని "శ్రీ" అనే అక్షరముతో ఆరంభించినాడు. ఇది కవి సాంప్రదాయము. శమము, క్షమ ~ అనగా శాంతము, ఓర్పు ~ ఈ రెండూ చాలా ఉత్తమ గుణాలు ~ వీటిని శ్రీరాముడు పాటించినాడు.~

~~~ "నాస్తి వేదసమం శాస్త్రం నాస్తి శాంతిసమం సుఖమ్
నాస్తి శాంతిపరం జ్యోతిర్నాస్తి రామాయణాత్ పరమ్
నాస్తి క్షమాసమం సారం నాస్తి కీర్తిసమం ధనమ్
నాస్తి జ్ఞానసమో లాభో నాస్తి రామాయణాత్పరమ్"

అని వాల్మీకి మహర్షి రామాయణములో అన్నారు. అందుకే శ్రీరాముని కీర్తి భూలోకమంతా వ్యాపించింది ~

"చరితం రఘునాథస్య, శతకోటి ప్రవిస్తరమ్
ఏకైకమక్షరం ప్రోక్తం, మహాపాతక నాశనమ్"

అని అన్నారు. ఈ పాపాల సముద్రాన్ని దాటడానికి రామనామ జపము తప్ప మరొకటిలేదని ఇందులో కవి సూచించినాడు.

రామ విశాల విక్రమ పరాజిత భార్గవ రామ, సద్గుణ
స్తోమ పరాంగనా విముఖ సువ్రత కామ, వినీల నీరద
శ్యామ, కాకుత్స్థ వంశ కలశాంబుధి సోమ,
సురారిదోర్బలో
ద్దామ విరామ, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ"

భావము: రామా! సుందర స్వరూపము గలవాడవు. భార్గవ వంశంలో
జన్మించిన పరశురాముని జయించినవాడవు, మంచి గుణములు కలవాడవు.
పర స్త్రీలయందు ఆసక్తి లేనివాడవు. ఇంపైన నల్లని మేఘమువంటి శరీరకాంతి
కలవాడవు. సూర్యవంశమైన కాకుత్స వంశమనే సముద్రానికి చంద్రునివలె
ఆహ్లాదము కలిగించేవాడవు.రాక్షసుల బాహుబలాన్ని అణచినవాడవు. భద్రాచల

రామా, దశరథ రామా!

ఈ పద్యములో శ్రీరాముని సంభోధిస్తూ అతని గుణగణాలను వర్ణిస్తున్నాడు కవి. సీతారాముల వివాహమైనాక అయోధ్యకు పయనమైనాడు ~ ఇంతలో పరశురాముడు వచ్చాడు.

"స్కంధే చాసజ్జ్య పరశుం ధనుర్విద్యుద్గణోపమమ్
ప్రగృహ్యా శరముగ్రం చ త్రిపురఘ్నం యథా శివమ్"

క్రోపోద్దీపుడైన భార్గవరాముడు శ్రీరాముని ఎదిరించి శివధనుర్భంగం చేయడం
ఏమంత గొప్ప పనికాదని, తనవద్ద ఉన్న వైష్ణవ ధనస్సును ఎక్కుపెట్టమని అనగా శ్రీరాముడు అతని అహంకారాన్ని సహించలేక దానిని ఎక్కుపెట్టి దానిలో ఒక బాణాన్ని సంధించినాడు ~ దానితో పరశురాముని శక్తి నశించిపోయింది.

" జడీకృతే తదా లోకే రామే వర ధనుర్ధరే
నిర్వీర్యో జామదగ్నోసౌ రామో రాంస్ ముదైక్షతః"

పరశురాముడు శ్రీరామునిశక్తిని తెలుసుకుని అతన్ని స్థుతించినాడు. శ్రీరాముడు దయ, త్యాగం మొదలైన మంచిగుణాలకు ఆలవాలమైనవాడని లోకప్రఖ్యాతి.

"దీప్తాస్యం చ మహాచాపం పద్మపత్రాయతేక్షణమ్
గజవిక్రాంతగమనం జటామండల ధారిణమ్"

శూర్పణఖ అతని సూందర్యానికి మోహితురాలై కోరినా, ఆమె అభిజాత్యానికిగానీ ఆమె సౌందర్యానికిగానీ లోబడినవాడు కాదు శ్రీరాముడు. అందుకే కవి "పరాంగనా విముఖసువ్రతకామ" అని వర్ణించాడు. అయోధ్యా నగరములో జన్మించడముచేత అయోధ్యారాముడు, దశరథునికుమారుడు కనుక దశరథరాముడనీ అంటారు ~ కానీ గోపన్న శ్రీరాముని భద్రగిరిరాముడనే ఆద్యంతం సంభోదించినాడు. ఈ పద్యములో అనుప్రాస అనే శబ్దాలంకారము
నిక్షిప్తమై ఉంది. "మ" కారం అంత్యప్రాసగా నిలిచి పద్యానికి శబ్ద సౌందర్యాన్ని
సమకూర్చింది. "కకుత్స వంశ కలశాంబుధిసోమ" అన్నప్పుడు రూపకం అనే

అర్థాలంకారము ఉపయుక్తమైనది.

"తద్రూపక మభేదో య ఉపమానోపమేయయోః ~
సమస్త వస్తు విషయం శ్రౌతా ఆరోపితా యదా" అని
లక్షణం.

రూపకాలంకారములో ఉపమేయం మీద ఉపమానం
ఆరోపింపబడుతుంది.
కకుత్సవంశం  అనే ఉపమేయంమీద కలశాంభుధి అనే
ఉపమానమారోపింప బడింది.
భక్తి :

*** తాము సంపాదించిన ఆస్తిని తమ సంతానానికి
సంక్రమింపజేసే
తల్లిదండ్రులు ఈ లోకములో కోకొల్లలు. భగవచ్ఛింతనతో
ధర్మబద్ధమైన
జీవనము అలవరచుకున్న  వారే భగవన్నామ మహిమ వల్ల
ఇహపర

సౌఖ్యాలు ప్రాప్తించుకో గలుగుతారు. మూలం ధర్మబద్ధమైన జీవనం, దానికి
మూలం నీతి. నీతి అనే మాటకు పొందించేది, ఉపాయం అని అర్థాలు. నీతి దేనిని పొందిస్తుంది? ఇహపరాలను. ఎలా? విద్య యొసగు వినయంబు, వినయమమునను బడయు పాత్రత, దానివలన ధనము, ధనం వలనను ధర్మంబు, దానివలన నైహికాముష్మిక సుఖంబులందు నరుడు అని భరతం, ధర్మబద్ధమైన జీవనానికి అవసరమైన ఉపాయము చెబుతుంది. ఇట్టి నీతి శతకాలు మనకు చాలా ఉన్నాయి. అందులో దాశరథీశతకమొకటి. ఈ శతకాలలోని పద్యాలు చాలా ఇన్ని కోట్ల తెలుగు వారి నాల్కలపై నిలిచి మన జీవితాలను తీర్చిదిద్దుతున్న తీరు మనకందరకూ కనబడుతున్నది. ఇందులోని పద్యాలు ఎంత సులభభాషలో ఉన్నట్లు కనిపిస్తాయో వాటిలోని భావాలు అంత గంభీరమైనవి, ఎంత సులభముగా కనిపిస్తాయో అంత సారవంతమునవి, బాష అంత పటుపైనది. ఈ పద్యాలలోని నీతులను మన పెద్దలు మన చిన్నారులకు తీరికగా వారికి చిన్నతనములోనే భోధిస్తే వారికి ధర్మబాటను వేసినవారౌతారు. ఇటువంటి అనేక శతకాలు మనకున్న

అమూల్య నిధులు. వీటిని మనమందరూ ఒంటబట్టించుకుని మన సంతతికి ఒంటబట్టించి ధన్యులు కావాలి.

"అగణిత సత్యభాష, శరణాగతపోష, దయాలసజ్ ఝురీ
విగత సమస్త దోష, పృథివీసురతోష, త్రిలోకపూత్కృ
ద్గ్ గన ధునీ మందర పద పంకజ విశేష, మణి ప్రభా ధగ
ద్ధగిత విభూష, భద్రగిరి దాశరథీ, కరుణాలయోనిధీ"

భావము: అసామాన్యమైన, గణించుటకు సాధ్యముకాని, సత్యవాక్యములు
మాట్లాడువాడవు, అభయమును కోరినవారిని, శరణువేడిన వారిని, కపాడువాడవు, ప్రకాశించే ప్రవాహమువంటి స్వచ్ఛమైన
దయా గుణముచేత, ఆశ్రితుల దోషాలను పరిహరించేవాడవు. బ్రాహ్మణులను
సంతోషింప చేసేవాడవు, మూడులోకాలను పవిత్రముచేసే గంగా నదిని వెలువరించిన పాదపద్మాలు గలవాడవు, రత్నములకాంతులచేత ధగధగ మెరుస్తూ ఉన్న ఆభరణములు ధరించినవాడవు. భద్రాచల నివాసియగు

దశరథరామా!

~~~  ఈ పద్యములో  గోపన్న శ్రీరాముని గుణవిశేషణాలను వర్ణించి చెప్పుచున్నాడు. తన సత్యసంధతను శ్రీరాముడు నిలబెట్టుకున్నాడు కాబట్టీ
కవి అతణ్ణి "అగణిత సత్యభాష" అని సంభోదించినాడు.
శ్రీరాముడు ప్రసన్నుడైతే
శత్రువైనా అతని శరణులో సుఖిస్తాడు. అందుకే
"శరణాగతపోషా" అని అన్నాడు.
అతని దయాగుణాలు ఎవరిమీద ప్రసరించినా వారిదోషాలు తొలగిపోతాయి.  అందుకే "దయాల సజ్ ఝరీ విగత సమస్త దోష" అని అన్నాడు.
ఆయనను దర్శించి సంతోషాన్ని పొందినవారిలో శరభంగుడు, సుతీష్ణుడు,  అత్రి మొదలైన మహర్షులున్నారు. విష్ణు పాదాల నుంచీ ఆవిర్భవించే గంగానది కనుక రాముని పాదపద్మాలలో గంగానది ఉందని వర్ణించినాడు. శ్రీరాముడు నవరత్న ఖచితమైన కిరీటకాంగద మేఖలాదులు ధరించి ఉంటాడు కాబట్టీ "అలంకార ప్రియో విష్ణు" అన్న ఆర్యోక్తి ఇక్కడ సముచితముగా ఉన్నది. ఈ
~~~

పద్యము కూడా సంభోధనాత్మకముగా ఉంది ~
అనుప్రాసాలంకార ప్రయుక్తమైంది.

*ఉ:  రంగదరాత భంగ ఖగరాజ తురంగ విపర్పరంపరో

త్తుంగ తమః పతంగ,  పరితోషిత రంగ,  దయాంతరంగ,
స

త్సంగ,  ధరాత్మజా హృదయ సారభృంగ,  నిశాచరాబ్జ మా

తంగ శుభాంగ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ"

భావము: శ్రీరాముని స్తుతి పూర్వకముగా చెప్పిన పద్యమిది.
విజృబించిన
శత్రువుల గర్వాన్ని అణచేవాడవు ~  గరుత్మంతుని
వాహనముగా చేసుకున్నవాడవు. ఆశ్రితుల ఆపదలను
సూర్యునివలె తొలగించేవాడవు.
శ్రీరంగనాథుని సంతోషపెట్టిన వాడవు ~  దయతోనిండిన
మనస్సు కలవాడవు.
సత్పురుషులచేత సేవింపబడేవాడవు. సీతాదేవి హృదయమనే
పద్మానికి

తుమ్మెదలాంటివాడవు ~  అనగా ఆమె మనస్సులో
పరిభ్రమించేవాడవు.
దుష్టులైన దానవులను సంహరించేవాడవు. మంచి శరీర
లక్షణములు కలిగిన
వాడవు.  భద్రాచలములో నివసించే దశరథరామా!

~~~~  బ్రహ్మదేవుని వరాలతో రావణుడు
భూస్వర్గపాతాళలలోని వారిని భాధిస్తుంటే,   విష్ణుమూర్తి
శ్రీరామునిగా బ్రహ్మ అలోచనకు స్పందించి దశరథనందనునిగా
జన్మిస్తానని చెప్పినాడు. అందరూ సంతోషిస్తారు.
తన తల్లిని బాధనుంచీ  విముక్తురాలిని చెయ్యడానికి
ఇంద్రలోకమునుండీ అమృతాన్ని ఒక చుక్క క్రిందపడకుండా
తెచ్చిన ఘనుడు వినతాసుతుడైన గరుత్మంతుడు ~
అటువంటివాడిని తన వాహనంగా చేసుకున్నాడు.

భారతం ఆదిపర్వంలో:

"ఆపదామప హర్తారం ~  దాతారం సర్వసంపదామ్

లోకాభిరామం శ్రీరామం ~  భూయో భూయో

నమామ్యహం"
~~~~

ఆశ్రితులైనవారిని ఆపదలనుంచీ కాపాడేవాడు. సీతను రావణుడు చెరబడితే ఆమె తనను రక్షించమని ప్రార్థిస్తే, వానరులతో మైత్రిచేసుకుని, వాలిని సంహరించి వారధిని నిర్మించి లంకలోని రావణుని సంహరించి ఆమెను కాపాడినాడు. సుగ్రీవుడు వానరరాజుని చేసాడు. అంగదుడిని యువరాజుని చేసాడు. అందుకే గోపన్న "విపత్పరంపరోత్తుంగతమఃపతంగ" అని సంభోధించినాడు.

~~~~ ఇక్ష్వాకుల కులదైవమైన శ్రీరంగనాథుడు ~ లబ్ధ్వా కులధనం రాజా,
ప్రాయాద్విభీషణః" అని యుద్ధకాండలో ఉన్నది. ఆ రంగనాథుని సేవించినవాడు
శ్రీరాముడు. అందుకే గోపన్న "పరితోషితరంగ" అని అన్నాడు. దయగలవాడు
కనుక "దయాంతరంగ" అని అన్నాడు.

రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః
~~~~

రామం రామానుజం సీతాం భరతం భరతానుజమ్

సుగ్రీవం వాయుసూనుం చ ప్రణమామి పునః పునః"

అందుచేతనే "సత్సంగుడు" అని "శశ్వత్సాధుసాంగత్యం" అని అన్నాడు.

~~~~ హృదయాన్ని పద్మముతో సాధారణంగా కవులు పోలుస్తారు. పద్మానికి తుమ్మెదకు నాయకీ నాయకచ్ఛంభంధంఉంది గదా! సీతమనస్సు పద్మమయితే శ్రీరాముడిని తుమ్మెదతో పోల్చినాడు గోపన్న.

~~~~ గోపన్న తనకిష్టమైన అనుప్రాసాలంకారాన్ని ప్రయోగించినాడు ~ అందువల్ల ఈ పద్యము శృతి సుభగమైనది. విపత్తులను అంధకారముతోనూ,
శ్రీరాముని పతంగునితోనూ పోల్చడం రూపాలంకారము.

*** శ్రీ ద, సనందనాది ముని సేవిత పాద, దిగంతకీర్తి సం

పాద, సమస్త భూత పరిపాల వినోద, విషాదవల్లికా

చ్ఛేద, ధరాధినాథ కుల సింధు సుధామయపాద,

నృత్తగీ

తాదివినోద, భద్రగిరి దాశరథీ, కరుణాపయోనిధీ"***

ప్రతిపదార్థం: శ్రీ ~ సంపదను విభవమును; ద ~ ఇచ్చువాడా; సనందనాది~ సనకుడు, సనందనుడు ఆదిగాగల ; ముని ~ఋషులచేత; సేవిత ~ కొలువబడిన, సందర్శింపబడిన; పాద ~చరణములు (అడుగులు) కలవాడా; దిగంత ~ దిక్కుల చివరవరకు; కీర్తి ~ యశముయొక్క; సంపాద ~ సంపాదనముకలవాడా; సమస్త ~ సర్వమైన; భూతపరిపాల ~ ప్రాణులను రక్షించడములో; వినోద ~ వేడుక గలవాడా; విషాదవల్లికా ~ దుఃఖమనెడు తీగను; చేద ~ త్రెంచువాడా; ధర అధినాథ ~ భూమిని పరి పాలించే రాకులయొక్క; కులసింధు ~ వంశమనెడు సముద్రమునకు; సుధామయపాద ~ అమృతమయములైన పాద కిరణములుకల చంద్రుడైన వాడా; నృత్తగీత~ హస్తాద్యమైన విక్షేపమాత్రముగల నాట్యము, పాట; ఆదివినోద ~ మొదలైన వేడుకలు కలవాడా:::

భావము: సంపదల నిచ్చువాడవు, సనకసనందనాదులచేత సేవింపబడి

పూజింపబడే వాడవు, విస్తృతమై దిక్కులవరకూ వ్యాపించిన కీర్తికలవాడవు.

అన్ని ప్రాణులనూ కాపాడేవాడవు, ఆశ్రితుల దుఃఖమును పోగొట్టేవాడవు.

క్షత్రియవంశమనే జలధికి చంద్రునివంటివాడవు.

ఆటపాటలయందు వేడుక

కలవాడవు. భద్రాచలములో నివసించే దశరథ రామా! అని ఈ పద్యములో

శ్రీరాముని విష్ణుమూర్తిగా భావించి కవి స్తుతి చేసినాడు.

ఇందులోకూడా అను

ప్రాస అనే శబ్దాలంకారంప్రయుక్తమైంది ~ "ద" కారాంత అనుప్రాస ఇది.

"ఆర్యులకెల్ల మ్రొక్కి వినతాంగుడనై రఘునాథభట్టరా
చార్యుల కంజలెత్తి కవిసత్తములన్ వినుతించి కార్యసా
కర్యమెలర్ప నొక్క శతకంబొనగూర్చి రచింతు నేడు తా
త్పర్యమునన్ గ్రహింపు మిది దాశరథీ కరుణాపయోనిధీ"

భావము: నేను వినయముతో పెద్దలకందరికి నమస్కరించి మా గురువులైన రఘునాథభట్టరాచార్యులవారికి చేతులుజోడించి మ్రొక్కి పూర్వకవులను
స్తుతిచేసి, నేను చేసేరచన సుకరముగా ~ సులభముగా నెరవేరగా, ఇపుడు
శతకమనే కావ్యాన్ని వ్రాస్తునాను ~ కరుణాసముద్రుడవైన ఓ భద్రాచలరామా,
ఈ శతకాన్ని మంచి అభిప్రయంతో స్వీకరించుము.

నన్నయ కూడా పండితసభను స్థుతిచేసినాడు. పోతనామాత్యుడుతన
మహాభాగవతంలో పూర్వకవులనీవిదంగా పేర్కొన్నారు. "పలికించెడువాడు
రామభద్రుడట" అని చెప్పి " శ్రీకంఠచాపఖండన" అని సంభోదించి శ్రీరామునికి
అంకితం చేసినాడు. తిక్కనసోమయాజి కూడా ఇలాగే హరిహరనాథునికి

అంకితము చేసినాడు. అదే సంప్రదాయాన్ని గోపన్న కూడా అనుసరించినాడు.

చ: మసకొని రేగుబండ్లకును మౌక్తికముల్ వెలబోసినట్లు దు
ర్వ్యసనము జెంది కావ్యము దురాత్ములకిచ్చితి మోసమయ్యె నా
రసనకుబూతవృత్తి సుకరంబుగ జేకురునట్లు వాక్సుధా
రసములు చిల్క పద్యముఖ రంగమునందు నటింపవయ్య సం
తసమునుజెంది భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ"

భావము : రేగుపండ్లు తినడానికి ఆశపడి, వాటి బదులు మంచి ముత్యాల నిచ్చి ఆ పండ్లు కొని తినినట్లుగా, దుష్టమైన అలవాట్లకు లోనై, దురాశకు లోనై మోసపోయి, నా కావ్యాన్ని దుష్టబుద్ధులైనవారికి అంకితమిచ్చినాను. ఈ అపరాధానికి నాకు ఇప్పుడు పశ్చాత్తాపము కలిగింది. ఓ భద్రాచల దశరథరామా, ఇప్పుడు నీవు నా నాలుకకు తప్పుచేసినదానికి , పవిత్రభావం చేకూరేవిధంగా, పద్యము

వ్రాస్తున్న నా ముఖరంగంలో, నోటిలో సంతోషముతో నటింపుమా, అట్లా చేస్తే నా నాలుక పవిత్రం అవుతుంది. నాకు మంచి పద్యం వస్తుంది. అమృతం వంటి వాక్కును, మాటనూ నాకు కలిగింపుము.

రేగుపండ్లు సామాన్యమైన ఫలములు ~ ఎక్కడైనా చౌకగా దొరుకుతాయి ~ అటువంటివి తినవలెనని జిహ్వాచాపల్యము కలిగినపుడు వాటి బదులు కొద్ది డబ్బులిచ్చి కొనడము సామాన్య పద్ధతి. కానీ విలువైన ముత్యాలను బదులుగా ఇచ్చి వాటిని తీసుకోవడం వ్యామోహములో పడిపోవడమే కదా! ఆశలో పడిపోయి సౌఖ్యముపై అత్యాశకలిగినా మనిషి చేయకూడని పని చేస్తాడని కవి సూచించినాడు. ఇలా చెప్పినపుడు, ఉపమాలంకారమనే అర్థాలంకారము ప్రయుక్తమై ఉంది. ఉపమాన ఉపమేయములకు సాధర్మ్యం చెప్పడం ఉపమాలంకారము. ఈ పద్యములో కవి ఆత్మనిర్వేదమున్నది. అంతకు
ముందు గోపన్న మరో కావ్యాన్ని రచించి ధనవ్యామోహములో పడి దురాత్ముడైన ధనవంతునికో ~ ఏ రాజుకో

అంకితమిచ్చినట్లున్నాడు. అందుకు పశ్చాత్తాపం  కలిగింది. దాన్ని తొలగించమని తన ఇష్టదైవమైన శ్రీరాముని వేడుకుంటున్నాడు.

ఉత్పలమాల, చంపకమాల పద్యాలకు సామాన్యముగా నాలుగు పాదాలు మాత్రమే ఉంటాయి. ఈ పద్యానికి ఐదు పాదాలున్నాయి ~ కొన్ని సార్లు కవులు ఇలా చేయడము జరుగుతూ ఉంటుంది. కనుక ఇది లక్షణ విరుద్ధము కాదు.

ఉ: శ్రీరమణీయహార యతసీ కుసుమాభశరీర, భక్త మం
దార, వికారదూర, పరతత్వ విహార, త్రిలోక చేతనో
ద్ధారా, దురంత పాతక వితాన విదూర, ఖరాదిదైత్యకాం
తార కుఠార, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ"

భావము: లక్ష్మీదేవియొక్క కాంతిచేత మనోజ్ఞమైన హారములు దాల్చి ~ అవిసె పూవు వంటి సుకుమారమైన, అందమైన శరీరకాంతికలవాడవు. నిన్ను సేవించు భక్తుల కోర్కెలు నెరవేర్చేవాడవు. కాబట్టీ కల్పవృక్షములాంటివాడవు.

పరమాత్ముడపై అవతారలీలలో విహరించేవాడవు. స్వర్గ మర్త్య పాతాళములనే మూడు లోకాలలో ఉండే ప్రాణులను పతనముకాకుండా కాపాడేవాడవు. మానవులు చేసే అనంతమైన పాపాలను దూరముచేసేవాడవు. తొలగించేవాడవు. 14,000 మంది ఖరదూషణాది రాక్షసులనే దట్టమైన అడవికి గొడ్డలిలాంటి వాడవు. అనగా, వారందరినీ నిశ్శేషం చేసినవాడవు ~ భద్రాచలములో నివసించే దయా సముద్రమైన దశరథ రామా!

అతసీకుసుమాభశరీర అని కవి అన్నాడు ~ శ్రీకృష్ణస్తోత్రములో ~~

"అతసీ పుష్ప సంకాశం హారనూపుర శోభితం
రత్నకంకణ కేయూరం కృష్ణం వందే జగద్గురుమ్"

అనే శ్లోకమే గుర్తుకొస్తుంది. "మత్స్యః కూర్మో వరాహశ్చ వామనః
రామో రామశ్చ రామశ్చ బుద్ధః కల్కిశ్చ తే దశ"

ఇన్ని అవతారాలను ధరించి అయన వీర విహారము చేసేవాడని కవి
స్తుతి చేసినాడు.

ఈ పద్యము కూడా ఆద్యంతమూ సంభోధనాంకంగా నడిచింది.

"ఖరాదిదైత్యకాంతారకుఠార"అని చెప్పినపుడు రూపకాలంకారము. కాంతార ధర్మాన్ని ఖరాది దైత్యులపై ఆరోపించినాడు ~ కుఠార ధర్మాన్ని శ్రీరామునిపై ఆరోపించడము జరిగింది ఈ పద్యములో.

"చ: దురిత లతాలవిత్ర, ఖరదూషణ కానన వీతిహోత్ర, భూ
భరణ కళా విచిత్ర, భవబంధ విమోచనసూత్ర, చారువి
స్ఫురదరవిందనేత్ర, ఘన పుణ్య చరిత్ర, వినీలభూరికం
ధరసమగాత్ర, భద్రగురి దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము: తీగలవంటి పాప సంచయాన్ని కొడవలె నరికివేసేవాడును, అగ్ని

దట్టమైన అడవిని కాల్చివేసినట్లుగా ఖరధూషణులను నాశనము చేసినవాడునూ, నానావిధముల లీలలచేత భూభాగాన్ని అధ్భుతముగా వహించినవాడును, భక్తులకు కలిగిన జన్మ పరంపరల నుంచీ విముక్తి కలిగించేవాడును, సుందరమైన పద్మాలలాంటి నోగకన్నులు గలవాడును, మిక్కిలి పావనమైన నడవడియందు ప్రవర్తిల్లినవాడును, మబ్బువంటి సుందరమైన నల్లని శరీరవర్ణం కలవాడును, భద్రగిరిలో నివసించేవాడునూ నైన శ్రీదశరథరామా!

మనుష్యజన్మనెత్తిన వారికి కలిగే పాపాలను తీగలతో పోల్చినాడు కవి.
పాపాలలో ఉన్న అహల్యను తనదర్శనంతో విముక్తి గావించి నాడు.

వీతిహోత్రుడు అంటే అగ్ని ~ హవిస్సు ఆహారముగా గలవాడని అర్థము.

లోకకళ్యాణముకోసము కూర్మావతారాన్ని ధరించిన ఘట్టాన్ని మనసులో పెట్టుకుని కవి ~భూభరణ కళా విచిత్ర ~ అని సంభోధించినాడు.

శ్రీరాముడు సంసారబంధాన్ని విడిపించే విధి కలిగినవాడు కనుక
జటాయువుకు భవబంధమోక్షం శ్రీరాముని వల్ల కలిగింది.

శ్రీరాముడు అందమైన కన్నులు కలవాడు ~ పద్మాలతో పోలుస్తారు.
నిత్యస్మరణీయమైన ~ "రఘుకులాన్వయ రత్నదీపం ఆజానుబాహుమరవింద
దళాయతాక్షం ~ రామం నిశాచర వినాశకరం నమామి" అనే శ్లోకాన్ని గుర్తు చేసినాడు కవి. ఉన్నతమైన చరిత్రకలవాడు కనుక ~ ఘనపుణ్యచరిత్ర ~ అని
సంభోదించినాడు. వినీలభూరికంధరసమగాత్ర ~ అన్నపుడు నీల మేఘ శ్యాముడు అని, పోతన చెప్పినట్లు ~ మెరుగు చెంగటనున్న మేఘంబు కైవడి ~ ఇదే వరుసలో కవి

వర్ణించినాడు.  కవి వాడిన సమాసాలలో రూపకాలంకార

చాయలున్నాయి.

***"చ: కనక విశాల చేల,  భవకానన శాతకుఠారధార,  స
జ్జన పరిపాల శీల,  దివిజస్తుత సద్గుణ కాండ,
కాండసం
జనిత పరాక్రమ విశారద,   శారద కంద కుందచం
దనఘనసార సారయశ,  దాశరథీ కరుణాపయోనిధీ"

***

భావము: విస్తృతమైన జలతారు వస్త్రమును గట్టి,  వాడియైన
గొడ్డలిచేత
అడవిని నర్రుకునట్లుగా,  జన్మబంధాలను,  సంసారబంధాలను
నాశముచేసి,
మంచి నడవడి కలిగిన వారిని పరిపాలించేవాడవు. దేవతలచేత
పొగడబడిన
మంచి గుణములు కలిగినవాడవు. అస్త్రముల విద్యచేత పరాక్రమ
పద్ధతియందు

నేర్పు కలవాడవు. శరత్కాల మందలి మేఘమువలెను, మల్లెపూవులవలెను,
మంచి గంధము వలెను,  పచ్చకర్పూరము వలెనూ,  శ్రేష్టమైన తెల్లని స్వచ్ఛమైన కీర్తి కలిగినవాడవు. దయాసముద్రుడవైన దశరథరామా!

రాజులు రాణులూ కేవలము శరీరానికి సరిపోయే వస్త్రము మాత్రమే
ధరించరు ~  చాలా నిడివైన వస్త్రము వారి వెనుక జారుతూ ఉండడము రాజ
పద్దతి. అందుకే కవి " కనకవిశాల చేల" అని అన్నాడు.

జీవులు అనేక బంధాలలో చిక్కుకుంటారు ~ శరణాపన్నుడైన గజేంద్రుని యెడ శ్రీహరి రక్షాపరత్వాన్ని మనసులో పెట్టుకొని కవి "భవకానన శాతకుఠార" అని సంభోదించి ఉంటాడు. సజ్జనులకు అభయమివ్వడమనే లక్షణం ఉన్నవాడు కనుక విభీషణునికి ఆశ్రయమిచ్చాడు.  అందుకే "సద్గుణ కాండ" అని అన్నాడు.

శ్రీరామునికి విశ్వామిత్రుడు అనేక అస్త్రసంపదను అనుగ్రహించాడు. అందుకే "పరాక్రమ క్రమ విశారద" అని అన్నాడు గోపన్న.

శ్రీరాముని కీర్తి నిష్కళంకంగా ఉంటుంది. అందుచేత కీర్తిని తెల్లని వస్తువులతో ఉపమిస్తారు. ఆయన కీర్తి శరత్కాల మేఘము ~ మల్లెపూవు ~ మంచి గంధము ~ కర్పూరములతో పోల్చినాడు. ఈ పద్యములో లాటానుప్రాస అనే శబ్దాలంకారం ప్రయుక్తమైంది.

***ఉ: శ్రీరఘువంశతోయధికి శీతమయూఖుడవైన నీ పవి

త్రోరుపదాబ్జముల్ వికసితో బ్జముల్ వికసితోత్పల చంపక వృత్త మాధురీ

పూరిత వాక్ప్రసూనముల బూజలొనర్చెద జిత్తగింపుమీ

తారకనామ, భద్రగిరి దాశరథీచ్కరుణాపయోనిధీ"***

భావము:

చంద్రుడు తాను పుట్టిన సముద్రాన్ని వర్ధిల్లచేసిన విధముగా, రఘుమహారాజు వంశమున పుట్టి దానిని వృద్ధిచేసినవాడవైన నీ పవిత్ర పాదారవిందములను
ఉత్పలము, చంపకము అనే పుష్పాలతో పూజించిన విధముగా, శబ్దాలతోకూడిన చంపకమాల, ఉత్పలమాల అనే పద్యాలతో పూజిస్తున్నాను. భద్రాచలం లో నివసించి దయాసముద్రుడవైన సంసారమును తరింపచేసే రామా ~ దానిని స్వీకరింపుము. విశిష్టాద్వైత సంప్రదాయములో ప్రపత్తి మార్గము ముఖ్యమైనది. ద్వయ మంత్రములో "శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే" అనేది ప్రధానము.ఈ ఉత్పలమాల చంపకమాల పద్యాలతో ప్రపత్తి చేస్తున్నాను అని భావం.

తారకనామ అని ఎందుకన్నాడంటే ~ చెరసాలలో ఉండె తనను విడిపించినాడు కనుక. "అపరాధ సహస్ర భాజనం పతితం భీమభవార్ణవోదరే

అగతిం శరణాగతం హరే కృపయా కేవలమాత్మసాత్కురు"

అని వైష్ణవాగ్రేసరుడైన ఆళవందారు చెప్పినారు. దీనినే "నైచ్యాను సంధానం" అంటారు. "నరాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తి ప్రజాయతే".

***"చ: గురుతరమైన కావ్యరస గుంభన కబ్బురమంది ముష్కరుల్

సరసులమాడ్కి సంతసిల జాలుదురోటు శశాంక చంద్రికాం

కురములకిందు కాంతమణి కోటి స్రవించినభంగి వింధ్యభూ

ధరమున జారునే శిలలు? దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:

చంద్రుని కిరణాలు ప్రసరించినపుడు, చంద్రకాంతమణులనే శ్రేష్టమైన మణులు
కరిగి జాలువారు నని కవి సంప్రదాయము. అలాగే వింధ్యపర్వతంలో ఉండే బండరాళ్ళు కరిగి జాలువారునా?

కరుగవు కదా? అటువంటి రసస్ఫూర్తి, రసము విలువ తెలిసినవారివలె మూర్ఖులైనవారు, కుటిలురు అబ్బురపడి సంతోషింప జాలరు. ఆ విలువ తెలిసికొనలేక భంగపడుతారు అందుచేత ఈ కావ్యాన్ని సరసుడైన నీకు అంకితం చేస్తూ ఉన్నాను దయాసముద్రుడైన దశరథరామా! రసనిర్భరమైన కావ్యము చాలా గొప్పది కాన "గురుతర" అనే విశేషణాన్ని ప్రయోగించినాడు గోపన్న.

ముష్కరులు అంటే దొంగతనము చేసేవారు. మునుపు గోపన్న తన కావ్యాన్ని ఎవరికో అంకితమిచ్చి మోసపోయినాని చెప్పినాడు. అతని కావ్యాన్ని
మెచ్చుకున్న వారినే "సరసులు" అని అనవచ్చు.

చంద్రకాంతశిలలు చలువరాళ్ళవంటివి ~ అవి చంద్రకాంతికి ద్రవిస్తాయని
వాటినుంచీ నీరు జాలువారుతుందని కవులు సంప్రదాయముగా పెట్టుకున్నారు. కానీ దీనికి ప్రమాణము లేదు. చంద్రుని వెన్నెలకు వింధ్యపర్వతములో ఉండే రాళ్ళు కరగవు ~ కానీ చంద్రకాంత మణులు ద్రవిస్తాయి. కావ్యరసాన్ని గ్రహించ

లేని వారు కులపర్వతాలు ఏడింటిలో ఒకటైన వింధ్య పర్వతములోని రాళ్ళవంటి వారని కవి అభిప్రాయం.

***చ: తరణికులేశ, నా నుడుల దప్పులు గల్గిన నీదునామస
ద్వితచితమైన కావ్యము పవిత్రముగాదె? వియన్నదీజలం
బరుగుచు వంకయైన మలినాకృతి బారిన దన్మహత్వముం
దరమె గణింప నెవ్వరికి? దాశరథీ కరుణాలయోనిధీ!

భావము: సూర్యవంశంలో జన్మించినవారిలో శ్రేష్ఠుడవైన శ్రీరామా, నేను వ్రాసిన పద్యాలలోని శబ్ధాల్లో, మాటల్లో దోషాలున్నప్పటికీ, ఆపద్యాలు నీ నామముతోడ రచించించినవి కాబట్టీ ఈ కావ్యము పవిత్రమైనదే కదా? అట్లే అగునని భావము. మూడు లోకాలలో ప్రవహించే గంగానది నీరు తన ప్రవాహములో ఒకచోట వంకరగా

తిరిగినప్పటికీ,   బురద మాలిన్యముతో ఉన్నప్పటికీ దాని గొప్పదనము ఎన్నుట సాధ్యమా ~  దాని మహత్వానికి భంగం కలుగదని భావము.  తరుణి అంటే సూర్యుడు ~  అందుకే తరుణికులేశుడు అని అన్నాడు.  నుడులు అంటే మాటలు. ప్రమాదో ధీమతామపి ~  అని ఆర్యోక్తి. కావ్యరచనలో చందోవ్యాకరణాది దోషాలు ఉండడము సర్వ సాధారణమే కదా! అంతమాత్రమూ అది అపవిత్రమని చెప్పలేము కదా!

***"ఉ: దారుణ పాతకాబ్ధికి సదా బడబాగ్ని భవాకులార్తివి
స్తారదవానలార్చికి  సుధారసవృష్టి దురంత దుర్మతా
చార భయంకరాటవికి చండ కఠోర ధార నీ
తారకనామ మెన్నుకొన దాశరథీ
కరుణాఓయోనిధీ"***

భావము:   ఈ పద్యములో కవి రామనామము మహత్వాన్ని వ్యక్తము చేస్తున్నాడు.  సంసారాన్ని తరింపచేయునట్టి నీ నామము,     బడబాగ్ని
సముద్రాన్ని పీల్చినట్లుగా భయంకరమైన పాపాలను తొలగిస్తుంది.

అమృత ద్రవ వర్షము అడవిలో ప్రజ్వలించే అగ్నిని చల్లార్చినట్లు
గా
సంసార బాధలను  ఉపశమింప చేస్తుంది.  గండ్రగొడ్డలి అడవిని
నరికే
విధముగా ~  మితిమీరిన దుర్మతాచారాలనూ,   దుష్టుల
నడవడిని
నిర్మూలనము చేస్తుంది  భద్రాచలములో నివశించే ఓ
దశరథరామా!

వ్యాఖ్య:

"ధర్మ సంస్థాలనార్థాయ సంభవామి యుగే యుగే " అని
గీతాచార్యుడి
వాక్యం. పాపాలు ఎవరు చేసినా భగవంతుడు వాటిని
నశింపచేస్తాడు. మానవ
జన్మ చాలా విచిత్రమైనది ~  ఎక్కడో ఒకచోట బాధకు గురికాక
తప్పదు.
ప్రహ్లాదుడు కూడా బాధలకు వోర్చుకున్నాడు ~  శ్రీహరిని
ధ్యానము చేయడమే

తన విధిగా చేసుకున్న ఉత్తముడు. చివరకు భగవంతుని
అనుగ్రహముచేతనే
అతని కష్టాలు తీరిపోయాయి. మానవ సంసారముకూడా అంతే
~ బాధలు తీరాలంటే శ్రీరామనామమొక్కటే ఆధారం.
రామదాసు ఏ అపరాధము చేయకనే
రాజదండనకు గురిఅయ్యాడు ~ ఆయన ఆర్తిని శ్రీరాముడే
తొలగింపగా
ఆయనమీద అమృతవర్షం కురిసినట్లైంది. రామాయణములో
వాలి సుగ్రీవుల
కథనే తీసుకోండి ~ సుగ్రీవుని తప్పు ఏమీ లేకుండా అతనిని
బహిష్కరించాడు ~ అతని భార్య అయిన రుమను గ్రహించినాడు
~ వాలి అధర్మముగా ఈ పనులు చేసినందువలన శ్రీరాముడు
వాలిని సంహరించి అతను చేసిన పాపాలను
నిర్మూలించినాడు. ఈ పద్యంలో బడబాగ్ని ~ సుధారస వృష్టి
~చండకఠోరకుఠార
ధార అనేవి ఉపమానాలు ~ తారకనామము అనేది
ఉపమేయము, పై ఉపమాన ధర్మాలను ఉపమేయానికి కవి
ఆరోపిస్తున్నారు కాబట్టి ఇది రూపాలంకారమైనది.

***"చ: హరునకు నవ్విభీషణున కద్రిజకుం దిరుమంత్రరాజమై
కరికి నహల్యకున్ ద్రుపదకన్యకు నార్తిహరించు
చుట్టమై
పరగినయట్టి నీ పతితపావన నామము జిహ్వపై నిరం
తరము నటింపజేయు మిక దాశరథీ
కరుణాపయోనిధీ"***

భావము : ఓ దశరథరామా! త్రిమూర్తులలో ఒకడైన మహేశ్వరునికి, రావణుని తమ్ముడైన విభీషణునికి, పార్వతీదేవికీ, శ్రేష్టమైన మంత్రమైనది
నీ పవిత్రమైన నామము. గజేంద్రునికి, అహల్యకు , ద్రౌపదికి ఆత్మ బంధువువలె వ్యథలను తొలగించేది నీ పేరు. నేను ఎల్లప్పుడూ నీ పేరు ఉచ్చరించే అవకాశాన్ని కలిగింపుమని భావము. రామదాసు గొప్ప వైష్ణవ భక్తుడు ~ రామునికి తన్ను సమర్పించుకోవడమే ప్రపత్తియోగమని

నమ్మినవాడు. దీనికే శరణాగతి అని పేరు. త్యాగము ~ న్యాసము ~ భరన్యాసము ~ సన్న్యాసము ~ సాధ్యభక్తి అనేవి పర్యాయ పదాలు.

"యేయథామాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్" అని గీతలో ~ ఎవరెట్లునన్ను ఉపాసిస్తారో వారికి నేనట్లే ఫలప్రాపకుడనవుతాను ~ అని గీతాచార్యుడన్నాడు. ఈశ్వరుడే పార్వతికి రామనామాన్ని ఉపదేశించాడు.

భగవన్నామాలలో అతిరహస్యమైనవి నారాయణ, వాసుదేవ, శ్రీకృష్ణ, గోవింద, శ్రీరామాదినామాలు. అందుకే గోపన్న ~ నీ నామము ఎల్లప్పుడూ

నా నాలుకపై పలికేటట్లు చేయమని ప్రార్థిస్తున్నాడు.

****"ఉ: ముప్పున గానకింకరులు ముంగిట నిల్చిన వేళ రోగముల్

గొప్పరమైనచో గఫము కుత్తుక నిండిన వేళ బాంధవుల్

గప్పినవేళ మీ స్మరణ గల్గునొ గల్గదో నాటి కిప్పుడే

తప్పక చేతు మీ భజన దాశరథీ
కరుణాలయోనిధీ"****

భావము: ఓ దశరథరామా! నాకు వార్ధక్యమేర్పడినప్పుడు
నేనున్నచోటికి
మరణసమయములో యమదూతలు వచ్చినపుడు ~
రోగములు అతిశయించి
నపుడు ~ అంతిమ సమయములో గొంతులో శ్లేషము
నిండియున్నపుడు,
చివరి క్షణాలలో బంధువులు చుట్టుముట్టుకొని ఉన్నపుడు ~
మిమ్ములను నేను స్మరించడము సంభవిస్తుందో లేదో ~ అంటే
అవయవాలు స్వాధీనములో
లేనపుడు భజన చేయడము సాధ్యం కాదని భావం. అందుచేత
ఇప్పుడే నిన్ను
తప్పక సేవింతును ~ భజన చేస్తాను.

గోపన్న ఈ పద్యాన్ని వ్రాస్తూ ఉన్నపుడు
ముకుందమాలలోని శ్లోకము వారి మనస్సులో మెదిలి
ఉంటుంది:

" కృష్ణ త్వదీయ పద పంకజరాంత మద్వైవ మే విశతు మానసరాజహంసః

ప్రాణప్రయాణ సమయే కఫవాత పిత్తైః కంఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే"

విశిష్టాద్వైత భక్తి తత్వానికి ఈ స్థుతి కావ్యము ఊటబావి వంటిది.శ్రీ కులశేఖరుల రచన లీలాశుకుల శ్రీకృష్ణ కర్ణామృతము పై కూడా ప్రభావము కనిపిస్తుంది. ఈ
శ్లోక ప్రభావము గోపన్నపై పడిందంటే ఆయనకుగల సంప్రదాయాభిజ్ఞతను
స్పష్టం చేస్తుంది. నవ విధ భక్తి మార్గాల లో స్మరణ ఒకటి. కీర్తనమే భజనకు
పర్యాయ పదము ~ రామదాసుగా ప్రఖ్యాతి పొందిన గోపన్నగారికి కీర్తనమన్నా,
భజనమన్నా మక్కువ ఎక్కువ.

***"చ: పరమదయానిధే పతిత పావన నామ హరే యటంచు సు

స్థిరమతులై సదా భజనచేయు మహాత్ముల పాదధూళి

నా

శిరమున దాల్తు మీరటకు జేరకుడంచు యముండు

కింకరో

త్కరముల కానబెట్టునట, దాశరథీ

కరుణాపయోనిధీ"***

భావము:

దయాగుణానికి పాతరవంటి ఓ దశరథరామా! అడుగునపడిన పాపాత్ములను ఉద్ధరించి పవిత్రులను చేసే పేరు ప్రఖ్యాతి చెందిన ఓ రామా! ఓ హరీ! అని ఎల్లప్పుడు మిక్కిలి నిలకడ కల్గిన మనస్సుగలవారల ~ అనగా చంచలత్వము లేని మనస్సుగలవారల నిన్ను భజించు మహనీయుల పాదధూళిని నా తలపై ధరింతును దానివలన మీరు అట్టివారియొద్దకు వెళ్ళవద్దని మృత్యు దేవతయైన యమధర్మరాజు తన సేవకులను ఆజ్ఞాపిస్తాడని చెప్పుదురు. అనగా విష్ణు నామ సంకీర్తన చేసే వారిని స్మరించి వారిపాదాలకు నమస్కరించే

వారిని సమీపించడానికి మృత్యువుకూడా భయపడుతుందని కవి భావము.

వ్యాఖ్య: కులశేఖరులు తమ ముకుందమాలలో ~" మజ్జన్మనః ఫలమిదం మధుకైటభారే మత్ ప్రార్థనీయ మదనుగ్రహ ఏష ఏవ త్వద్ భృత్య భృత్య ......ఇతిమాం స్మరలోకనాథః" ~ విశిష్టాద్వైతములో భాగవతసేవ ఒక ముఖ్య భాగము. విష్ణుభక్తులను యమకింకరులు సమీపించకూడదని యముడు వారితో చెప్పినాడని అజామిళోపాఖ్యానము తెలియజేస్తుంది కదా! అందుకే గోపన్న "పరమ దయానిధి పతిత పావన నాముడు హరి" అని అన్నాడు.

***"చ: అజునకు దండ్రివయ్యు, సనకాదులకుం బరతత్వమయ్యు, స

ద్ద్విజమునికోటికెల్ల గులదేవతవయ్యు, దినేశ వంశ భూ

భుజులకు మేటివయ్యు, బరిపూర్ణుడవై వెలుగొందు పక్షిరా

డ్ధ్వజ, మిము బ్రస్తుతించెదను దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము: బ్రహ్మకు నీవు తండ్రివి, సనకసనందనాది విష్ణుభక్తులకు నీవు
భగవంతుడవు. చక్కని నడవడి కలిగిన బ్రాహ్మణులకు ~ ఋషులకు, మునులకు ఉత్కృష్టమైనదైవమవు. సూర్యవంశంలో జన్మించి లోకాన్ని పరిపాలించిన రాజులందరిలో ముఖ్యమైనవాడవు. ఇన్ని మంచి గుణాలు కలిగిన నీవు నిండైనవాడవు. లోపములేనివాడవు. అట్టి నిన్ను స్ధోత్రం చేస్తాను ఓ దశరథరామా!

నవవిధ భక్తి మార్గాలలో గోపన్న కీర్తన ద్వారా అనుసరిస్తానని చెబుతున్నాడు. తనకిష్టమైన శ్రీరాముని "పక్షిరాడ్ధ్వజ" అని అన్నాడంటే,
రాముణ్ణి విష్ణుమూర్తిగా భావించినట్లే. రాముణ్ణి పూర్ణుడన్నాడు. "పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ~ పూర్ణస్య పూర్ణమాదాయ

పూర్ణమేవావ శిష్యతే" ~ తాత్వికులు చెప్పేదిది. ఆ పరబ్రహ్మ నిండైనది ~ దానికి లోపంలేదు ~ దానినుండీ ఎన్ని తీసివేసినా మిగిలేది నిండైన పరబ్రహ్మయే ~ అందుకే గోపన్న ఆ రాముడే పరమాత్మ ~ అతడే పూర్ణుడు అని కీర్తిస్తున్నాడు.

**"ఉ: పండిత రక్షకుండఖిల పాపవిమోచను డబ్జసంభవా
ఖండల పూజితుండు దశకంఠవిలుంఠన చండకాండ కో
దండకళాప్రవీణుడగు తావక కీర్తివధూటి కిత్తు బూ
దండలుగాగ నా కవిత, దాశరథీ కరుణాపయోనిధీ"**

భావము: కరుణాసముద్రుడవైన దశరథరామా, పండితులను రక్షించువాడు, సమస్త పాపాలను తొలగించువాడు, బ్రహ్మ, ఇంద్రుడు మొదలగు వారిచేత పూజింపబడేవాడు, రావణాసురుని తలలు దునుమునట్టి వాడి బాణములు వేయనేర్చిన విలువిద్యయందు నేర్పరియైనవాడు అనెడు నీ కీర్తికి నాకావ్యమనే
పూలదండను సమర్పింతును.

ఈ శతకములో 103 పద్యాలున్నాయి ~ ఒక్కొక్క
పద్యాన్ని ఒక్కొక్క
పుష్పముగా భావిస్తే ఇది ఒక పూల దండ అయింది. ఇష్టదైవం
శ్రీరంగనికి మాలాకైంకర్యము సంప్రదాయముగా చేసే వాడు
పెరియాళ్వార్లు. శ్రీరాముడు
నిత్యపూజనీయుడు. ఆయన అనుగ్రహముతోనే అహల్య
నిత్యపూజనీయ
అయింది ~ ఈ శ్లోకాన్ని చూడండి:

"అహల్యా ద్రౌపదీ కుంతీ తారా మండోదరీ తథా
పంచకన్యాః పఠేన్నిత్యం సర్వ పాప వినాశనమ్"

శ్రీరామచంద్రుడు పాపవిమోచనుడనే కీర్తి పొందినాడు.
పదికంఠాలు కలిగిన
రావణుణ్ణి సంహరించడం ఒక శ్రీరామునికే సాధ్యమైంది. అందుకే
శ్రీరాముడు
"దశకంఠవిలుంఠన చండ కాండ కోదండ కళాప్రవీణ"
అయినాడు.

***"ఉ: శ్రీరమ సీతగాగ నిజసేవకబృందము వీరవైష్ణవా
చార జనంబుగాగ  విరజానది గౌతమిగా వికుంఠము
న్నారయ భద్రశైల శిఖరాగ్రముగాగ వసించుచేతనో
ద్ధారకుడైన విష్ణుడవు,   దాశరథీ
కరుణాపయోనిధీ!***

భావము: భద్రాచలాన్ని వైకుంఠంగా భావిస్తున్నాడు గోపన్న ఈ పద్యములో:
ఓ దశరథరామా! నీవు పరమపదమందున్న సంపత్ప్రదయైన లక్ష్మీదేవని  ఇక్కడ సీతగా చేసుకుని ~  ఆ పరమపదములో ఉండే నీ పరివారము ఇక్కడ విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని అనుసరించే ఆచార్యజనముగా కొలుస్తూ ఉండగా ~  అచట ఉండే విరజానది ఇక్కడ గోదావరినదిగా ప్రవహించగా ~  ఆ వైకుంఠమే ఇక్కడి   భద్రాచలములోని కొండకొమ్ము కొనగా రాణింపగా నీవు వేంచేసి ప్రాణులను ~    జీవులను ఉద్ధరిస్తున్న శ్రీవిష్ణుమూర్తివే కానీ ~  వేరు కానే కావు. "అల వైకుంఠపురంబులో నగరిలో ఆమూలసౌధంబు దాపల మందార వనాంతరా

మృత సరః ప్రాంతేందు కాంతోత్పల పర్యంకరమా" అని కదా పోతన అన్నారు. అందుచేత భద్రాచలములో ఉండే సీతాదేవియే అక్కడి రమాదేవియే. అక్కడ సనకసనందాదులున్నారు ~ ఇక్కడ విశిష్టాద్వైత సంప్రదాయ ప్రవర్తకులు
ఉన్నారు. వైష్ణవాచారము పాటించే విష్ణుభక్తులను వీరవైష్ణవాచార జనము
అని అన్నారు.  వీరవైష్ణవ అంటే వీరశైవమని కాదు. "వీర" అంటే శ్రేష్ట వాచకములాగా గ్రహించాలి.  అక్కడ విరజానది ~  ఇక్కడ పవిత్ర గోదావరీ నది ~  ఒక జీవనది ~  ఉన్నది. భద్రాచలమొక కొండపై ఉంది ~  అదీ వైకుంఠనగరము లాంటిదే. నారదాది విష్ణుభక్తులు ఎలాప్సేవిస్తూ ఉన్నారో ~  ఇక్కడ శ్రీరాముని సేవించే  గోపన్న కవికూడా అటతివాడేనని భావము ఈ పద్యము చదివినపుడు అని పించకపోదు.

***"ఉ: కంటి నదీతటంబు బొడగంటిని భద్ర నగాధి వాసమున్

గంటి నిలా తనూజ నురుకార్ముక మార్గణ శంఖ

చక్రముల్

గంటిని మిమ్ము లక్షణుని గంటి,  కృతార్థుడనైతి,  నో
జగ
త్కంటక దైత్య నిర్దళన! దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:
దాశరథీ శతకాన్ని రచించిన గోపన్న తాను మొదలు గోదావరీ
నదీతీరములోని
భద్రాచల క్షేత్రాన్ని శ్రీరామచంద్రుని,  సీతాలక్ష్మణులను ,
స్వామి ధరించిన శంఖు చక్రాలను దర్శించిన మనోహర
దృశ్యాన్ని ఈ పద్యములో వర్ణించినాడు. నేను ధన్యుడనైనాను ~
నా కోరికలు నెరవేరినవని వ్యక్తం చేస్తున్నాడు. ఇక్కడ విగ్రహాలు
పశ్చిమాభి ముఖముగా దాదాపు మూడడుగుల ఎత్తుంటాయి.
ఎడమ
చేతిలో చక్రాన్ని ~  కుడి చేత శంఖాన్ని ధరించి ఉన్నాడు.
మిగిలిన రెండు చేతులలో ధనుర్బాణాలున్నాయి. లోకానికి
కంటకప్రాయముగా ఉన్న రాక్షసులను సంహరించిన రాముడు
కనుక ~  "జగత్కంట దైత్య నిర్ధళన"  అని అన్నాడు.

ఇటువంటి మరొక కీర్తన ~" కంటి మారాములను కనుగొంటి నేను" అన్నది ఆకీర్తన.

మేరుపర్వతుడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి పుత్రుని పొంది భద్రుడు అని నామకరణము చేసినాడు. అతడు గోదావరిలో స్నానముచేసి రామ సాక్షాత్కా రాన్నిపొంది ~ అతని కోరికను మన్నించి అక్కడ ఉండేటట్లు వరాన్ని పొందినాడు. అందుకే ఆ కొండకు భద్రాద్రి అని పేరొచ్చింది. సీతారామలక్ష్మణులిక్కడ పంచవటిలో ఉన్నపుడే రావణుడు సీతాపహరణము చేసాడనీ ~ జటాయువు రెక్కలుపడిన చోటును రేకపల్లి అంటారు. వారు నివశించిన చోటును పర్ణశాల అని అంటారు. వారు మహారాష్ట్రలో ఉన్న నాశిక్ వద్ద పంచవటిలో ఉండేవారు; సూర్పణఖ ముక్కు(నాశిక) కోసిన ప్రదేశము కనుక దీనికి "నాసిక్" అని పేరొచ్చిందనీ ఒక వాదముంది. కానీ ఇక్కడికి 44 మైళ్ళ దూరములో ఉండే రామగిరిలో రాముడు జటాయువుకు దహన సంస్కారాన్ని చేసాడనీ, సమీపములో ఉన్నరెండు గుట్టలను వాలి సుగ్రీవుల గుట్టలని చెబుతారు.

***"హలికునకున్ హలాగ్రమున నర్థము చేకూరుభంగి, దప్పిచే

నలమట జెందువానికి సురాపగలో జల మబ్బినట్లు, దు
ర్మలిన మనోవికారినగు మర్త్యుని నన్నొడగూర్చి నీ పయిన్
దలపు ఘటింపజేసితివి దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము: (వీటికి వ్యాఖ్యలనందించిన వారు శ్రీ ఆచార్య ఎం. కులశేఖర రావు గారు.)
గోపన్న కవి శ్రీరాముని మీద తనదైవం మీద కృతజ్ఞతతో చెప్పిందీ పద్యము. దీనిలో ఆత్మీయభావము సర్వదా వ్యక్తమవుతూ ఉంది. ఆయన జీవితవిశేషాలు కూడా ధ్వన్యాత్మకముగా కనిపిస్తుంది. దీనిలో తనకు తాను ఉపమేయముగా
భావించి ~ సాధకుడు ~ భక్తుడు ~ కవి ~ అయిన రామదాసు మూడు ఉపమానాలను గ్రహించి తన మనస్సును ~ దానిలోని భావాన్ని మనకు అందించే ప్రయత్నము చేసినాడు. నేలకొండపల్లిలో పుట్టి తన మేనమామల పుణ్యమా అని ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించి ~ తనకు శ్రీ సీతారామ లక్ష్మణులు

కనిలించడము ~ వారిమీద తనకు భక్తి కలుగడం ~ బీదవాడైన హాలికునికి పెన్నిధి లభించినంత సంతోషము కలిగింది.

ఇక రెండవది ~ దాహంకలిగినవానికి నీరు దొరకకపోతే ప్రమాదముంటుంది. దాహమంటే ఇక్కడ ఆశ ~ ఆసక్తి వంటివి.తాత్వికులు దీన్ని ధనేషణ ~ దారేషణ ~ పుత్రేషణ ~ అని మూడుగా చెప్పినారు. ఈ ఈషణత్రాన్నుంచీ విముక్తి కలగాలంటే ఆధ్యాత్మిక చింతనను అలవరచుకోవడం తప్ప వేరే మార్గంలేదు. దాహమున్నవాడికి గంగాజలము దొరికితే ఎంత ఆనందమో, అంత ఆనందాన్ని అనుభవించానని చెబుతున్నాడు.

ఇక మూడవది ~ గోదావరితీరములో శ్రీరాముని దర్శించినపుడు మాలిన్యము నుండీ తప్పించుమున్నాననీ ~ అందుకు కృతజ్ఞతాపూర్వకముగా నివేదించుకున్నాడీ పద్యములో..

శ్రీమద్భాగవతములో భక్తివలన భగవంతుని కొలిచే మార్గాలు తొమ్మిదని

"శ్రవణం, కీర్తనం, విష్ణోః స్మరణం, పాదసేవనమ్ ~
అర్చనం, వందనం, దాస్యం, సఖ్య మాత్రనివేదనమ్" ~
ఇందులో ఏ ఒక మార్గము స్వీకరించి త్రికరణశుద్ధిగా ~ అంటే
మనోవాకాయ కర్మలచేత ఆచరించడం చేత మానవుడు
సజ్జనుడై తరిస్తాడని చెబుతున్నాడు ఈ పద్యంలో గోపన్న.

***"ఉ: కొంజక తర్కవాదమను గుద్దలిచే బరతత్వభూస్థలిన్
రంజిలద్రవ్వి కన్గొనని రామనిధానము, నేడు భక్తి సి
ద్ధాంజనమందు హస్తగతమయ్యె 'భళీ' యనగా
మదీయ హృ
త్కంజమునన్ వసింపు మిక దాశరథీ
కరుణాపయోనిధీ"***

భావము:

ఓ దశరథరామా! భూమిని గుద్దలి చేత ఎంత త్రవ్వినా
కనిలించని నిధి,
సిద్ధునివల్ల లభించిన అంజనముచే (కాటుకచే) లభించిన
విధముగా ~

భగవంతుని గూర్చిన తర్కవాదాలచేత ఎంత పరిశీలించినా ~ వెదికినా ~ అంతు
తెలియని రాముడవు నీవు, భక్తిచేత సులభముగా నాకు వశమైనావు. ప్రశంసా పూర్వకముగా లభించినావు ~ ఇంక నీవు నా హృదయములో వసింపుమా!

వ్యాఖ్య:.

భక్తి అంటే సేవ ~ ఇది ఎనిమిది విధాలు ~ భాగవత వాత్సల్యము ~ భగవత్పూజయందనుమోదము ~ భగదర్చన ~ భగవద్విషయమునంద దంభము ~ భగవత్కథాశ్రవణ ఇచ్ఛ ~ స్వరనేత్రాంగ వికారము ~ సదా భగవదను స్మరణము ~ అమాంసభక్షణము. తర్కవాదాలవల్ల చేతకాక పరతత్వమైన శ్రీరాముని భక్తిమార్గముచేత కనుగొన్నానని గోపన్న చెబుతున్నాడు. కూర్మ మార్గము ~ జ్ఞానమార్గము ~ భక్తిమార్గము ~ మోక్ష సాధనాలు గానూ పురుషార్థ సాధనాలుగానూ పురాణోపనిషత్తులలో చెప్పబడింది.

"మత్కర్మ భిర్యత్తపసా జ్ఞానవైరాగ్యతశ్చ యత్

యోగేన దానధర్మేణ శ్రేయోభిరిరరైరపి

సర్వం మద్భక్తియోగేన మద్భక్తో లభతేంజసా".

అని శ్రీమద్భాగవతము వక్కాణించింది. ఈ శరణాగతి లేక ప్రపత్తి అంటే ~ తన్ను తాను సమర్పించుకోవడమే ~ విశిష్టాద్వైత సంప్రదాయానుయాయులైన ~ తత్ప్రచారాము చేసిన పన్నిద్దరాళ్వారులకు భక్తి ప్రపత్తి మార్గము జీవకర్ర.

***"ఉ: రాముడు ఘోర పాతకవిరాముడు, సద్గుణ కల్పవల్లికా

రాముడు, షడ్వికార జయ రాముడు, సాధుజనావనవ్రతో

ద్దాముడు, రాముడే పరమదైవము మాకని మీయడుంగుగెం

దామరలే భజించదను, దాశరథీ కరుణాలయోనిధీ"***

భావము:

సకలజనులలను ఆనందింపజేసేవాడు ~ ఘోరమైన పాపాలను తొలగించే

వాడు, కల్పవృక్షం వంటి తీగలలాంటి మంచి గుణాలకు ఉద్యానం లాంటివాడు,

జన్మ ~ జర ~ మొదలైన ఆరు మానవ సహజమైన వికారాలను జయించినవాడు మంచివారిని ~ సజ్జనులను రక్షించడమనే వ్రతాన్ని ఆచరించడములో శ్రేష్టమైనవాడు ~ అతడే శ్రీరాముడు. ఓ దశరథరామా! అతడే నీవు అటువంటి వాడు మాకు ఉన్నత దైవము ~ పరమాత్మ అని భావించి ~ పద్మాల్లాంటి మీ పాదాలను కీర్తించి సేవిస్తాను. శ్రీరాముడు ఎన్ని సద్గుణాలు కలిగినవాడో శ్రీమద్రామాయణమే వర్ణించి చెబుతుంది. ఏ విధముగా చూచినా రాముడు షడ్వికారజయ రాముడే.

**"ఉ: చక్కెరమాని వేము దినజాలినకైవడి, మానవాధముల్

పెక్కురు బక్క దైవముల వేమరు గొల్చెద రట్లకాదయా

మ్రొక్కిన నీకు మ్రొక్కవలె; మోక్షమొసంగిన నీవ యీవలెన్

దక్కిన మాటలేమిటికి దాశరథీ కరుణాపయోనిధీ"**

భావము:

మానవులలో హీనులైనవారు, శ్రీరాముడవైన నిన్ను వదలి, క్షుద్రదేవతలను అనేకులైనవారిని సేవిస్తారు. ఇది ఎట్లున్నదంటే, తీయని రుచి కలిగిన చక్కెరను వదలిపెట్టి చేదు పదార్థమును తినునట్టిదే. ఇది సరైన పద్దతి కాదు. దైవంగా భావించి నీకే నమస్కారము చేయవలెను. ముక్తి కైవల్యాన్ని ప్రసాదించేవాడవు నీవే. ఇతర దైవాల వలన ముక్తి లభించదని భావము. విశిష్టాద్వైతములో గీతలో భగవానుడు చెప్పినట్లుగా ~" సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ~ అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః" ~ ఈ శ్లోకాన్నే తలచుకుని ఈ పద్యాన్ని రచించినాడేమో గోపన్న. విష్ణు సహస్రనామావళిలో కూడా పార్వతికి ఈశ్వరుడు చెప్పినట్లు ~ "శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ~ సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే" ~~ రామనామాన్ని జపిస్తే సర్వపాపాలు నశిస్తాయి.

**"ఉ: "రా" కలుషంబులెల్ల బయలంబడద్రోచిన, "మా" కవాటమై
దీకొని బ్రోచు నిక్కమది ధీయుతులైన దదీయ వర్ణముల్
గైకొని భక్తిచే నుడువ గానరు గాక విపత్పరంపరల్
దాకొనునే జగజ్జనుల దాశరథీ కరుణాపయోనిధీ"**

భావము:

"రామ" అనే దివ్యనామములోని రేఫాక్షరము~ మనుజుల పాపాలను అన్నింటినీ బయటికి తరుముతుంది. ఇక ఈ పేరులోని "మ" అనే అక్షరము
తలుపువలె అడ్డుపడి పాపాలను ఎదిరించి లోపలికి రాకుండునట్లుచేసి~
ఆశ్రితులను కాపాడుతుంది. ఈ విషయము యథార్థమని బుద్ధిమంతులు,
జ్ఞానవంతులు చెప్పినప్పటికీ మూఢులైనవారు అజ్ఞానులైనవారు
ఆ అక్షరాలను (రామ అనే అక్షరాలను) గ్రహించి

ఉచ్చరించజాలకున్నారు ~ జపింప నేరకున్నారు. అట్లు కాక జనులు ఆ రామ అనే అక్షరాలను జపించి
నట్లయితే వరుసగా వారికి అపదలు కలుగనే కలుగవు
~అపదలు వారిని
సమీపింపవు.

రామనమాన్ని జపించి ఒక కిరాతుడు వాల్మీకి మహర్షి అయినాడు. లోకంలో రెండు మహా మంత్రాలున్నాయి. ఒకటి " ఓం నమః శివాయః "అనే
పంచాక్షరీ మంత్రము. విశిష్టాద్వైతములో ఒక తిరుమంత్రముంది. రామ నామములో మహేశ్వర ~ నారాయణ మంత్రాక్షరాలు
చేరిఉండడము
చేత ఆ రెండు మహామంత్రాల ప్రభావము ఉంది. మహేశ్వరునికి శ్రీరామ మంత్రమహిమ బాగా తెలుసు ~ దాని మహిమవల్లే అతడు మింగిన కాల కూట విషము అమృతప్రాయమైనది.
అక్షరమాలకంతటికీ "రా" అనేది
చత్రంలాంటిది ~ "మ"అనేది కిరీటం వంటిది ~ అందుకే రామమంత్రము దివ్య మంత్రాలలో శ్రేష్టమైనది.

***"ఉ: రామ హరే కకుత్థ్సకుల రామ హరే రఘురామ రామ శ్రీ

రామ హరే యటంచు మది రంజిల భేకగళంబులీల నీ

నామము సంస్మరించిన జనంబు భవంబెడబాసి తత్పరం

ధామ నివాసులౌదురట దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము: ఓ దశరథరామా! రామ, హరే, కాకుత్సరామా, రఘురామా, శ్రీరామా, హరే ~ అనేవి నీ పేర్లు. ఈ నీ నామములను మానవులు కప్పగొంతులవలె మాటి మాటికీ తలంచువారు ఇంక జన్మములు ఎత్తే అవస్థను దాటి పరమపద మందు నివసిస్తారట గదా!

ఈ పద్యములో రామదాసు గారు రామనామస్మరణము మోక్షమార్గమునకు దారి అనే విషయాన్ని సూచిస్తున్నాడు. రామనామాన్ని స్మరించే భక్తుల నామోచ్చారణలు భేకగళంబువలె ఉంటుందని ఉపమించినాడు. వర్షాకాలములో కప్పలు హర్షించి బెకబెక చప్పుళ్ళు ఎడతెగకుండా చేస్తాయి.

అలాగే రామభక్తులు కప్పలు హర్షించి కూసినట్లుగా శ్రీరాముని భక్తికి జనులు సంతసించి స్మరిస్తారని  కవి భావన. వాల్మీకి రామనామస్మరణ వల్ల ఫలితం మొదలు తనకు తెలియకపోయినా ఆ నామోచ్చారణ చేసి మహర్షి అయినాడు. గీతలో పరమాత్మ తాను అందరి హృదయాలలో ఉంటాను అని చెప్పినాడు (గీత-18-61). "ఈశ్వర స్సర్వ భూతానామ్ ~ హృద్దేశేర్జున తిష్టతి తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ~ తత్ప్రసాదాత్పరాం శాంతిమ్ స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్" ~ ఆ మహా విష్ణువే, నారాయణుడే సచ్చిదానంద పరబ్రహ్మమేఈ శ్రీరాముడే అని రామాయణం నిరూపించింది. ఈ పద్యములో కవి ఉపమాలంకారాన్ని ప్రయోగించినాడు.

*" ఉ: చక్కెర లప్పకున్ మిగుల జవ్వని కెంజిహురాకు మోవికిన్

కొక్కపు జుంటి తేనియకు జొక్కిలుచుం గనలేరు గాక న

దక్కట! రామనామ మధురామృతమానుట కంటె సౌఖ్యమా

తక్కిన మాధురీ మహిమ! దాశథీ
కతుణాపయోనిధీ!"*

భావము:

దశరథరామా! లోకములోని జనులు చక్కెరరాశికి, యౌవనములో ఉన్న సుందరమైన స్త్రీల చిగురాకులవంటి ఎర్రని పెదవులకు, తేనెటీగలు గూర్చిన అచ్చమైన తేనెకు, అనగా వాటి రుచికి, పరవశించి, మైమరచి, ఆనందించి, రామనామములోని మాధుర్యమును తెలుసు కొనలేక ఉన్నారు. అమృతము వలె అతి భోగ్యమైన రామనామాన్ని ఆస్వాదించడముకంటే, తక్కిన వాటి మాధుర్య అతిశయాలు సుఖప్రదము కానే కానేరవు. రామనామమే అన్నింటికంటే మధురమైనది. ఈ పద్యములో లౌకికమైన ఆనందాలు అనుభవిస్తున్న సామాన్యజనులు ఆ మధురమైన వస్తువుల మోహములో పడి రామభక్తిని విస్మరించి, ఆముష్మిక సౌఖ్యానికి దూరమవుతూ ఉన్నారని ~ భక్తితో శ్రీరామనామాన్ని ఉచ్చరించడములో ఉండే సౌఖ్యము స్త్రీ సంపర్కాదులలో లేదని కవి ప్రభోధము చేస్తూ ఉన్నాడు. గోపన్న గొప్ప భక్తుడు~

నిరంతరమూ రామ నామధ్యానమును చేసి తరించినవాడు. పోతన గారి భాగవతములోని ~ మందార మకరంద మాధుర్యమున దేలు ~ పద్యాన్ని గుర్తు చేసుకోవాలి. ప్రహ్లాదుని భక్తిని మెచ్చుకోక తప్పదుకదా!

***"అండజవాహ, నిన్ను హృదయంబున నమ్మినవారి పాపముల్

కొండల వంటిపైన వెసగూలి నశింపక యున్నె, సంతతా
ఖండల వైభవోన్నతులు గల్గక మానునె? మోక్షలక్ష్మి కై
దండ యొసంగకున్నె తుద, దాశరథీ కరుణాపయోనిధీ!

భావము:

ఓ పక్షి వాహనా! విష్ణుమూర్తీ! శ్రీరామా! మనస్సులో నిన్ను నమ్మినవారికి కొండలవంటి గొప్పవైన, కఠినమైన ఎన్ని కష్టాలు కలిగినప్పటికీ, ఎన్ని పాపాలు సంభవించినప్పటికీ, అవి నశింపక మానవు. తప్పక మాసిపోతాయి. నిన్ను విశ్వసించినవారికి, ఇంద్రుని గొప్పదైన విభవములవలె, ఐశ్వర్యమువలె, మహైశ్వర్యము కలుగుతుంది. చివరన

మోక్షమనే లక్ష్మీదేవి అతణ్ణి కరుణిస్తుంది. అంటే జన్మరాహిత్యము సంభవిస్తుంది.

పక్షివాహనుడైన విష్ణుమూర్తి అవతారమైన శ్రీరాముని త్రికరణశుద్ధిగా

విశ్వసించినవారికి సర్వదోషాలు తొలగిపోతాయని, చివరకు మోక్షము లబిస్తుందని కవి ఈ పద్యములో వ్యక్తము చేసినాడు. కంచర్ల గోపన్న గొప్ప భక్త శిఖామణి ~ గొప్ప వాగ్గేయకారుడు. అయన అధికారములో ఉన్నపుడు దోషము చేసిన మాట నిజమే. కానీ అయన రామభక్తిని విడువలేదు. అధికారములో ఉన్నపుడు ఆలయకైంకర్యాలను నిర్వహించి రామునికి సేవ చేసినాడు. కారాగారములో ఉన్నపుడు రామధ్యానాన్ని విడువలేదు. "రామా! దయజూడవే! భద్రాచల రామా! నను బ్రోవవే!" అని మొరబెట్టు కున్నాడు. రామా! నీకు గుడి కట్టిస్తే నన్ను కారాగారములో పడేస్తావా? అని రాముణ్ణి సేవించడము అంధకారబంధురమైన జైలులో కూడా మరువలేదు. అందుచేతనే తిరిగీ శ్రీదాముని సన్నిధానాము లభించింది. ఆయన పద్యాలవలన 300 సంవత్సరాలు గడిచినా,

తెలుగువారే కాదు, రామభక్తులందరూ ఆయనను నిరంతరమూ జ్ఞాపకము చేసుకుంటూ ఉన్నారు. ఇది ఆయనను మోక్షలక్ష్మి వరించడము కంటే అల్పమేమీ కాదు కదా!

***"ఉ: చిక్కని పాలపై మిసిమి జెందిన మీగడ పంచదారతో
మెక్కినభంగి మీ విమల మేచక రూప సుధారసంబు నా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్య మనేటి దోయిటన్
దక్కెనటంచు జుర్రెదను దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:

చిక్కని పాలను కాచినపుడు, దానిమీది మిసమిసలాడే మీగడను చక్కెరలో కలిపి తిన్న విధముగా, అమృత రసములాగా ఉండే స్వచ్ఛమైన నీ నల్లని భూ పాన్ ని నేను ప్రేమతో స్వీకరించి, దాస్య రూపమైన కైంకర్యమును చేసి తనివితీరా అనుభవిస్తాను.

వ్యాఖ్య:

శ్రీరాముని త్రిజగన్మోహన రూపాన్ని సందర్శించగా కలిగే ఆధ్యాత్మిక ఆనందాన్ని, తృప్తిని కవి ఈ పద్యములో ఒక భౌతికమైన అనుభవముతో పోల్చి దానిని అందరికీ అందుబాటులో ఉండే విధముగా చెబుతున్నాడు. పాలమీగడ పంచదారతో కలిపి దోసిలి నిండా తింటే ఎంతటి తృప్తి కలుగుతుందో, శ్రీరాముని సుందర మనోహర శ్యామల రూపాన్ని దర్శించినపుడు, ఆయన భక్తునికి ఈ కవికీ అంతటి తృప్తి కలుగుతున్నదట! మధుర పదార్థాన్ని భుజించినపుడు ఒకవిధమైన మత్తు కలుగడం అందరికీ అనుభవమే! అదే విధముగా" పుంసాం మోహన" రూపుడైన శ్రీరాముని దర్శించినపుడు భక్తునికి అటువంటి మత్తు, పారవశ్యము కలుగుతుందని కవి వక్కాణిస్తున్నాడు. ఈ పద్యాన్ని చదివినపుడు అయన కీర్తన ~ "ఓ రామా నీ నామమేమి రుచిరా ~ శ్రీరామ నీ నామమేమి రుచిరా "~ గుర్తుకొస్తుంది కదా!

***"చ: సిరులిడ సీత, పీడలెగజిమ్ముటకున్
హనుమంతుడార్తివో
దరుమ సుమిత్ర సూతి, దురితంబులు మానుప
రామనామమున్
గరుణ దలిర్ప, మానవుల గావగ బన్నిన వజ్రపంజరో
త్కరముగదా భవన్మహిమ, దశరథీ
కరుణాపయోనిధీ"***

భావము:

ఓ దశరథ రామా! ఓ దయా సముద్రమా! నిన్ని సేవించు మానవులకు
సిరిసంపదలనందించడానికి సీతాదేవి ఉంది. బాధలను తొలగించడానికి నీ
భృత్యుడైన హనుమ ఉన్నాడు. సంకటాలు వచ్చినపుడు వాటిని తరిమివేయటానికి లక్ష్మణమూర్తి ఉన్నాడు. పాపాలను నిర్మూలించడానికి నీ
నామమున్నది. పక్షులను వజ్రపు గూండ్లు కాపాడునట్లుగా నీ మహాత్మ్యము

భక్తులైన మానవులను రక్ధించేస్తుంది.

***"చ: హల కులి శాంకుశ ధ్వజ శరాసన శంఖథాంగ కల్ప కో

జ్జ్వల జలజాత రేఖలను సాంకములై కనుపట్టుచున్న మీ

కలిత పదాంబుజ ద్వయము గౌతమ పత్ని కొసంగినట్లు నా

తలపున జేర్చి కావగదె దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:

నాగలి ~ వజ్రాయుధము ~ అంకుశము ~ జెండా ~ ధనుస్సు ~ శంఖము ~ చక్రము ~ కల్పవృక్షము ~ ప్రకాశించే పద్మము వంటి రూపాలతో , ఉండే మీ పాదారవిందాలు ~ వాటివలన గౌతముని పత్ని అహల్యకిచ్చి ఆమె జడరూపాన్ని మార్చి కాపాడినావు కదా! అలాగే నా మనస్సులో నీ పాదపద్మాలను కూర్చి నన్ను రక్షించుమయ్యా ఓ దశరథ రామా!

*"  చ: జలనిధిలోన దూటి,  కులశైలము మీటి, ధరిత్రిగొమ్మునం

దలవడ మాటి,  రక్కసుని యంగము గీటి, బలీంద్రునిన్ రసా

తలమున మాటి,  పార్థివకదంబము గూల్చిన మేటి రామ,  నా

తలపున నాటి రాగదవే,  దాశరథీ కరుణాపయోనిధీ"*

భావము:  ఓ దశరథరామా! నీవు మత్స్యమపై,  వేదాలను ఉద్ధరించడానికి సోమకాసురుని సంహరించడానికి సముద్ర గర్భములో ప్రవేశించినావు. కూర్మముగా మారి మందర పర్వతాన్ని పాలసముద్రములో మునిగిపోకుండా దాన్ని ఎత్తి నిలిపినావు. వరాహరూపాన్ని ధరించి ప్రళయజలములో మునిగిన భూమిని కోరకొమ్మున నెత్తికొని వచ్చి  ఉద్ధరించినావు. నరసింహుడపై నీ

భక్తుడైన ప్రహ్లాదుని రక్షించడానికి హిరణ్యకశిపుని దేహాన్ని చీల్చినావు. వామనుడవై బలిచక్రవర్తిని పాతాళానికి అణగద్రొక్కినావు. పరశురాముడవుగా రాజసమూహాన్ని సంహరించినావు. అట్టి నీవు నా మనస్సులో స్థిరముగా నిలిచి
ఉండుమా రామభద్రా!

వ్యాఖ్య:

ఈ పద్య రచనలోని విశేషమేమంటే, దూటి ~ మీటి ~ మాటి ~ గీటి ~ మాటి ~ మేటి ~ మేటి ~ నాటి ~ అనే పదప్రయోగము అద్భుతము. ఇలాంటి ప్రయోగాలు మన పోతనామాత్యులు కూడా భాగవత రచనలో ప్రయోగించినారు. ఇందులో మహావిష్ణువు ఎత్తిన అవతారలను వర్ణించినాడు కవి. శ్రీరాముడు సర్వ
జగద్వాపి ~ సర్వగతుడు ~ సమస్తలోకానికీ ఆప్తబంధువు. ఇలాంటి అవతారాలను శ్రీకృష్ణదేవరాయలు తమ ఆముక్తమాల్యదలోనూ, తెనాలి రామకృష్ణకవి తన పాండురంగ మహాత్మ్యములోనూ, మనోహరముగా రచించి

తమ విష్ణు భక్తిని చాటుకున్నారు. అందుకే వీటికి ప్రబంధాలనే వ్యాప్తి వచ్చింది.
మహాభారతములో శాంతిపర్వములో ఇలా వర్ణించినారు:

"మత్స్యః కూర్మో వరాహశ్చ నారదుంహశ్చ వామనః
రామో రామశ్చ రామశ్చ బుద్ధః కల్కిశ్చ తే దశః"

ఋగ్వేదములోనూ, తైత్తిరీయ బ్రాహ్మణములోనూ దశరథ విదేహ రాజ జనక సీతాదేవి శ్రీరాముల ప్రస్తావన ఉంది.
శ్రీరామచ్ఛంద్రుడు మర్యాదపురుషోత్తముడు,
ధర్మ స్వరూపుడు. ఇటువంటి రాముడు ~ అతని పేరు, అతని నామ స్మరణ, సదా తన భావములో నిలువవలెనని కవి వాంచించడము సముచితముగా ఉంది.

***"చ: భండన భీముడార్త జన బాంధవుడుజ్జ్వల బాణ తూణ కో
దండ కళా ప్రచండ భుజ తాండవ కీర్తికి రామ మూర్తికిన్
రెండవ సాటి దైవమిక లేడనుచున్ గడగట్టి భేరికా

డాండడడాండడాండ నినదంబుల జాండము నిండ మత్తవే

దండము నెక్కి చాటెదను, దాశరథీ కరుణాపయోనిధీ"***

*భావము"*

ఓ దశరథరామా! శ్రీరాముడు శతృవులకు యుద్ధములో భయంకరుడు~ భక్తులకు కష్టాలలో ఉన్నవారికీ చుట్టము వంటి ఆప్తుడు. బాణములును, అమ్ములపొదులును ప్రకాశించే విలువిద్య నెరపే తీవ్రమైన భుజముల కదలికలోని నేర్పు చేత, లాఘవము చేత పొగడ్త గన్న శ్రీరామచంద్రునకు , సాటి దైవము మరి ఒకరు లేరనుచు, బ్రహ్మాండము అదిరిపోయేట్లుగా డాం డాం అనే భేరి ధ్వని చేస్తూ, మధించిన ఏనుగునెక్కి సర్వ ప్రపంచములోనూ ప్రకటిస్తాను.

*వ్యాఖ్య*

ఈ పద్యమును నేర్చుకోనని తెలుగు వారు ఉండనే ఉండరు అంటే అతిశయోక్తి కానే కాదు. ఈ పద్యములో రామదాసు గారు శ్రీరామునిపై ఉన్న భక్తి విశ్వాసాలు అనన్యమైనవి అనే భావాన్ని ప్రకటించినాడు. శ్రీరాముని గుణగణాలను చాలా బాగా వివరించినాడు. శ్రీరాముడు చేసిన సర్వశత్రు సంహారము, ఆయన శరణాగత వాత్సల్య గుణము, ఎటువంటి అలసటలేకుండా అస్త్రశస్త్రాలను ఏకధాటిగా కురిపించడం ~ ఆయన చూపించిన ధనుర్విధ్యను స్మరించి శ్రీరామునికి "ఉజ్జ్వల బాణ తూణ కోదండ కళా ప్రచండ భుజ తాండవ కీర్తి" అనే బిరుదాన్ని ప్రదానము చేసి ధన్యుడనిపించుకున్నాడు రామదాసు.తన రాముడు చేసిన ఘనకార్యాలను డంకా వాయిస్తూ ఏనుగుమీద కూర్చుని లోకానికి చాటి చెబుతానని అంటున్నాడు. ఈ పద్యము వ్రాసి శ్రీరామునిఘనత ఎటువంటిదో చాటి భక్తులకు, కవులకు, పాఠకులకూ విదితము చేసి తమ కవిత్వాన్ని సార్థకము చేసుకున్నాడు కంచర్ల గోపన్న కవి.

***"చ: అవనిజ కన్నుదోయి తొగలందు వెలింగెడు సోమ, జానకీ

కువలయ నేత్రి గబ్బి చనుగొండల నుండు ఘనంబ, మైథిలీ

నవ నవ యౌవనంబు వనంబునకున్ మదదంతి వీవె కా

దవిలి భజింతు నెల్లపుడు దాశరథీ కరుణాపయోనిధీ '***

భావము:

ఓ దశరథరామా! నీవు సీతాదేవి కనుదోయి అనే కలువలను వికసింపచేసే చంద్రుడవు. సీతాదేవి అనే కలువ కంటి ఉన్నత గిరులవంటి కుచములయందు   నిలిచే మేఘమవు. మిథిలావతి కుమార్తె సీతాదేవి లేతప్రాయమనే పూలదోటలో విహరించే మదపుటేనుగు లాంటివాడవు. అటువంటి సీతాదేవికి ప్రియుడవైన నిన్ను ఎల్లప్పుడూ భజిస్తాను ~  కీర్తిస్తాను ~ సేవిస్తాను.

వ్యాఖ్య:

వనిత కళ్ళను కలువలతో పోల్చడము కవులకు సర్వ సాధారణమే. సీతాదేవి కళ్ళు కలువలైతే, శ్రీరాముడు వాటిని వికసింపజేసే చంద్రుడు. ఇంతవరకూ బాగానే ఉంది. సీతాదేవి యొక్క ఎత్తైన కుచములను కొండలతో
పోల్చడము ఇలా చెప్పడము సబబా అనే సందేహము రాక మానదు. కానీ కవులు ఇలా వర్ణించిన సందర్భాలున్నాయి. "కుచోన్నతే కుంకుమ రాగ శోణే" అని దేవీ స్తవములో ఉంది కదా! వారు జగన్మాతలు ~ జీవులందరూ వారి పిల్లలు కదా! పసివారికి ఎప్పుడూ అమ్మ పాలిండ్లపైనే దృష్టి ఉంటుంది కదా! వారి జగత్పోషణా సామర్థ్యాన్ని గురించి చెప్పడమే.

ఈ శతకము ప్రధానముగా భక్తి శతకము. కానీ శృంగారమనేది రసరాజంగా ప్రఖ్యాతిచెందిింది. కవి అయినవాడు ప్రధాన రసమైన శృంగారముపైపు ఆకర్షితుడు కాక ఉండడు. గోపన్న కూడా అలా చేసాడు.
వేంకటేశ్వర సుప్రభాతములో ~ "కమలా కుచ చూచుక కుంకుమతో" అని ఉందికదా! అందువలన భక్తకవుల రచనలలో స్థూలదృష్టికి శృంగారవర్ణనగా

అనిపించినా,  వారి పరమార్థము జీవాత్మ పరమాత్మ తోడి సంశ్లేషాన్ని కోరడమనే భావించాలి. లౌకికమైన భౌతిక దృష్టితో వాటిని పరికించి అపార్థాలను ఆపాదించడము సముచితము కాదు.

***"చ: ఖర కర వంశజా వినుమ ఖండిత భూత పిశాచ ఢాకినీ
జ్వర పరితాప సర్ప భయ వారకమైన భవత్పదాబ్జ వి
స్ఫుర దురు వజ్ర పంజరము జొచ్చితి నీ యెడ దీనమాన వీ
ద్ధర బిరుదాంక మేమరకు దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:

సూర్యవంశమున పుట్టిన ఓ దశరథరామా! భూతాలు, పిశాచాలు, ఢాకినులు, తాపాలు, జ్వరాలు, వ్యాధులు, విషసర్పాలు మొదలగు వాటి వలన భయాలను పోగొట్టేపై వజ్రపంజరములాగా రక్షించే నీ చరణాబ్జాలను శరణుజొచ్చి

నాను. నీవు దీన మానవోద్ధారకుడనే బిరుదు ఉన్నవాడివి.
కాబట్టీ నన్ను ఉద్ధరించక నీ బిరుదాన్ని పోగొట్టుకొనకుమా!

వ్యాఖ్య:

తన దైవమైన శ్రీరామునితో ఆత్మనివేదనం చేసుకుంటున్నాడీ పద్యములో. నవ విధ భక్తి మార్గాలలో ఆత్మనివేదన ఒకటి కదా! విశిష్టాద్వైత సంప్రదాయములో సాధన, సాధ్య భక్తులకు భక్తి ప్రపత్తి అని పేరు. కర్మ జ్ఞానాను
గ్రహీతమైన భక్తియే సాధన భక్తి ~ ఇదే ఉపాయము, భగవంతుడే ఉపేయము.
భగవంతుని నిర్హేతుక జాయమాన కటాక్షముచే కలిగేది సాధ్యభక్తి. దీనికే ప్రపత్తి
అని పేరు. దీనిలో ఉపాయోపేయములు భగవంతుడే. ఈ సాధ్యభక్తికే శరణాగతి,
న్యాసము, ఉపాయస్వీకారము అని పేర్లున్నాయి. ఈ ప్రపత్తి మార్గానికి వయస్సు, జ్ఞానము, జాతి అనే వాటితో ప్రమేయము లేదు.

గోపన్న ఆత్మనివేదన చేసి తన పద్యాన్ని చదివే పాఠకులలో ప్రపత్తి మార్గాన్ని ఉద్భుధము చేస్తున్నాడు.

*"చ:  జుర్రెద మీ కథామృతము,  జుర్రెద మీ పదకంజతోయమున్

జుర్రెద రామనామమున జొబ్బిలుచున్న సుధారసంబు నే

జుర్రెద జుర్ర జుర్రగ రుచుల్ గనువారి పదంబు గూర్పవే

తర్రుల తోడి పొత్తిడక,  దాశరథీ కరుణాపయోనిధీ"*

భావము:

ఓ దశరథరామా! ఓ కరుణా సముద్రమా! నీ కథలు, నీ చరిత్రలు అమృతప్రాయమైనవి. ఆ అమృతాన్ని దోసిలితో గ్రహించి త్రాగుతాను ~  విని ఆనందిస్తాను. నీ పాదతీర్థాన్ని ~  నీ నామములో స్రవిస్తున్న అమృత రసాన్ని జుర్రుతాను. నీ చరిత్రాదులను,    నిన్ను గురించిన జ్ఞానాన్ని తెలుసుకున్న

వారికి  ఉన్న స్థానాన్ని నాకు కలిగింపుమయ్యా! ఈ లోకములో ఉండే నీచుల తోడి సహవాసాన్ని నాకు కలిగింపకుమయ్యా!

వ్యాఖ్య:

రామాయణాన్ని అవగాహన చేసుకోవడానికి పరిమిత దృష్టి చాలదు. రాముడు మానవమాత్రుడు ~  లోకములో ఎందరో రాజులు పుట్టారు ~  రాజ్యాలేలారు ~  ఎందరో మట్టిపాలు కాలేదు?    కానీ రామాయణములో ఒక తత్వముంది. అది దశకంఠుడి వధ. రావణుడు బ్రహ్మను దేవదానవ జంతు సర్పాదికముల చేత చావకూడదని వరమడిగినాడు.  అయన దృష్టిలో నరవానరులు అల్పప్రాణులు. అందుచేత మహావిష్ణువు మానవునిగా అవతరించినాడు. మానవుని వలెనే ప్రవర్తించినాడు.  తానెప్పుడూ పరమాత్మ అని చెప్పలేదు ~  నేను దశరథ కుమారుడిని అని చెప్పేవాడు. ఎవరైనా రామాయణాన్ని చదివేటప్పుడు రాముడు మానవమాత్రుడనే భావముతోనే     చదవాలి. అది రామకథ ~ అమృతములాంటిది ~  దాన్ని దోసిటితో గ్రహించి తృప్తి పొందేటట్లు జుర్రుతానని అంటున్నాడు గోపన్న. వాల్మీకి

రామాయణానికి  ఉన్న ఖ్యాతి ఇంతా అంతా కాదు. కనుకనే ఈ కథామృతాన్ని జుర్రుతానన్నాడు. విషిష్టాద్వైతాన్ని ఆచరించేవారు అష్టాక్షరీ మంత్రాను సంధానముతో శ్రీపాదతీర్ధాన్ని గ్రహించడము నిత్యవిధి. అలాగే శ్రీరామపాదామృతాన్ని నిత్యమూ రుచిచూస్తానని
అంటున్నారు.

ఎంతటి ఉత్తముడైనా ప్రాపంచికమైన మాయలోపడి దుష్టుల సహవాసములో పడి నారాయణ నామ చింతనను మరచిపొయ్యే అవకాశముంది. విప్రనారాయణుడు దేవదేవి ఆకర్షణలో పడి తన నిత్యమాలా
కైంకర్యాన్ని మరచిపోయి శ్రీవారి పాదసేవను విస్మరించలేదా? ఎప్పుడూ తనకు నీచుల సహవాసములోనికి వెళ్ళకుండా చూడాలని రాముణ్ణి ప్రార్థిస్తున్నాడు గోపన్న ఈ పద్యములో.

***"  ఘోర కృతాంత వీర భట కోటికి గుండెదిగుల్,  దరిద్రతా
కార పిశాచ సంహరణ కార్య వినోది,  వికుంఠ మందిర
ద్వార కవాట భేది,  నిజదాస జనావళి కెల్లప్రొద్దు నీ

తారకనామ మెన్నుకొన దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:

ఓ దశరథ రామా! సంసారభారము నుండీ తరింపజేసే నీ పేరు, భయంకరులైన యమదూతలకు గుండెలను అదర జేస్తుంది. దయ్యములాగా మానవులను బాధించే దారిద్యము అనే దాన్ని పోగొట్టి ఆనందిస్తుంది.
ఎల్లప్పుడూ నీ దాసులు, భక్తులు పరమపదానికి పోతున్నపుడు కలిగే ఆటంకాలను తొలగిస్తుంది. అంటే మోక్షాన్ని సంపాదించి పెడుతుందని గోపన్న కవి అంటున్నాడు. నిజమే మరి. భాగవతములో కుచేలుని దారిద్ర్యాన్ని ఎలా కృష్ణుడు పోగొట్టాడో అలాగే రాముణ్ణి శరణు జొచ్చితే మానవుని దారిద్ర్యాలన్నింటినీ తొలగిపోతాయి. హరి భక్తి కలిగిన ప్రహ్లాదుడు ~ పానీయంబులు ద్రావుచున్ గుడుచుచున్ భాషించుచున్ ~ అని అన్నాడు కదా!

***"ఉ: విన్నపమాలకించు రఘువీర, నహి ప్రతిలోకమందు నా

కన్న దురాత్ముడుం బరమ కారుణికోత్తమ,

వేల్పులందు నీ

కన్న మహాత్ముడుం బతి కల్మష దూరుడు లేడు నాకి

వి

ద్వన్నుత నీవె నాకు గతి! దాశరథీ

కరుణాపయోనిధీ"***

భావము:

ఓ రఘువీరా! ఒక మనవిని ఆలకింపుము. ఏ

లోకములోనూ నా కంటే

దుష్టుడు లేడు. దేవతలలో నీ కంటే మహాత్ముడు లేడు.

పాపాత్ములను ఉద్ధరించేవాడు, వారి పాపాలను నిర్మూలించే

వాడు లేడు. అందుచేత దుష్టులలో శ్రేష్టుడనైన నాకు ~

దేవతలలో శ్రేష్టుడపైన నీవు దిిక్కుగా ఉండి ~ ఆధారముగా

ఉండి ఉద్ధరింప శక్తిమంతుడవు నీవు గానీ మరి వేరు కాజాలరు.

వ్యాఖ్య:

విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రచారము చేసిన వారిలో శ్రీ యామునాచార్యులు ఒకరు. వారు తమ ఆళవందారు స్త్రోత్రములో :

*అపరాధ సహస్ర భాజనం పతితం భీమభవార్ణవోదరే!*

*అగతిం శరణాగతం  హరే కృపయా కేవలమాత్మ సాత్కురు*

అని భక్తుడు తన దోషాలను ~  తాను చేసిన అపరాధాలనూ క్షమింపమని
తనను ఉద్ధరింపమని భగవంతుణ్ణి ప్రార్థించినారు. గోపన్న కూడా ~  నాకన్నా దురాత్ముడు లేడు ~  అన్నపుడు ఈ శ్లోకమే గుర్తుకు వస్తుంది. దీనినే వైష్ణవులు
యై చ్ యా ను సంధానము అని అంటారు. *నరాణాం క్షీణపాపానాం విష్ణౌ భక్తిః  ప్రజాయతే* అన్నట్లు జీవునికి పాపాలు క్షీణదశకువచ్చే సమయానికి విష్ణుమూర్తిపై భక్తి కలుగుతుందట. గీతలో *అపిచేత్సుదురాచారో భజతే మామనన్య భాక్ సాధురేవ స మంతవ్యః సమ్యక్ వ్యవసితో హి ి సః"*

(9-30): ఎంతటి దురాచారపరుడీనప్పటికీ అనన్యభక్తితో నన్ను సేవిస్తే అతణ్ణి నేను సాధువుగా వైష్ణవాగ్రేసరునిగా భావిస్తాను. ఈ అర్థాన్నే గోపన్న భావించి ఈ పద్యాన్ని రచించినాడు. వైష్ణవ సాహిత్యములో రామానుజులు శరణాగతి, శ్రీరంగ, వైకుంఠ గద్యాలను చేసినారు.

***"ఉ: పెంపను దల్లిపై కలుష బృంద సమాగమ మొందకుండ ర

క్షింపను దండ్రిపై మెయి వసించు దశేంద్రియ రోగముల్ నివా

రింపను వెజ్జపై కృపగురించి పరంబు దిరంబు గాగ స

త్సంపదలియ్య నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:

ఓ దశరథరామా! పోషించడానికి తల్లివలెను, దోషాలను పాపాలనూ పొందకుండా రక్షించడానికి, శరీరములోని అవయవాలలో కలిగే రోగాలను తొలగించడానికి వైద్యుడివలెను, శుభప్రదములైన సంపదలను

అనుగ్రహించడానికి,  మోక్షమును స్థిరము చేతడానికి నాకు నీవే దిక్కు.

వ్యాఖ్య:

మానవుడు చక్కగా ఉండడానికి ఏడు ఆధారాలు కావాలి: వాటిని ఏడుగడ అని అంటారు అవి: *గురువు *తల్లి *తండ్రి**పురుషుడు* విద్య * దైవము * దాత ~~ వీరిని సప్త ప్రాకార రక్షకులు అని అంటారు. దశవిధ ఇంద్రియాల వల్ల వచ్చే రోగాలను గురించి కవి చెబుతున్నాడు. వీరిలో తల్లి,   తండ్రి ముఖ్యులు:

*త్వమేవ మాతా చ పితా త్వమేవ త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ త్వమేవ సర్వం  మమ దేవ దేవ*

ఈ ప్రార్థన నిత్య పఠనీయమైనది. భగవతుడినే తండ్రిగా భావించి శరణగతి చేస్తాము.  కులశేఖరాళ్వార్లు కూడా తమ ముకుందమాలలో ~  *వ్యామోహప్రశమౌషధం...* అని అన్ని వ్యాధులకూ ఉపయోగించే ఔషధము వైద్యుడైన ఆ సర్వేశ్వరుడే

కదా అన్న శ్లోకము గుర్తుకు వస్తుంది. అందుకే గోపన్న కవి మానవుల అన్ని రోగాలకూ నీవే వైద్యుడవని శ్రీరామ నామమే దివ్యౌషధము అని అంటున్నారీ పద్యం లో.

***"ఉ: కుక్షినజాండ పంక్తులొనగూర్చి చరాచర జంతుకోటి సం
రక్షణచేయు తండ్రివి, పరంపర నీ తనయుడనైన నా
పక్షము నీవు గావలదే? పాపములెన్ని
యొనర్చినన్, జగ
ద్రక్షక, కర్త నీవె కద, దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:

కుక్షిలోపల అంటే గర్భములోపల బ్రహ్మాండ సమూహాలను పొందికగా పెట్టుకుని, చేతనములు, అచేతనములు అయిన సకల ప్రాణి సమూహాలనూ కాపాడే తండ్రివి నీవే కాబట్టీ తరతరములుగా నీ కుమారుడనై ఉన్న నా పాలిట
నీవు పక్షపాతివై ఉండాలి. నేను పాపాలను చేసినానని నన్ను విడువరాదు. ఎన్ని పాపాలు చేసినా, లోకమెల్లనూ

రక్షించేవడవు నీవే కాబట్టి ఆ పని చేసేవాడవు నీవొక్కడివే కాబట్టీ నీవే నన్ను కాపాడాలి.

వ్యాఖ్య:

వాసుదేవుడే ఈ శ్రీరాముడు ~ ఈ బ్రహ్మాండాన్ని, పదునాలుగు లోకాలనూ తన కుక్షిలో ఇముడ్చుకున్నవాడు. అన్ని లోకాలలో ఉండేవారికందరికీ ఆయనే తండ్రి. ఈ మనుష్యమాత్రులందరూ ఆయన కుమారులే ~ నేను కూడా నీ కుమారుడినే కాబట్టీ దోషాలు చేసిన తన తనయులవంటి భక్తులను కాపాడడము నీ విధి. నీకు భక్త పక్షపాతి అని పేరు~ దోషాలు చేసినవారు పశ్చాత్తాపము చెంది నిన్ను ప్రార్థించితే ~ "నీవే తప్ప ఇతః పరంబెరుగ" అన్న గజేంద్రుణ్ణి కాపాడినట్లు నన్ను కాపాడవా ~ అని ఆర్తితో గోపన్న కవి అంటున్నాడీ పద్యములో.

***" ఉ: గద్దరి యోగి హృత్కమల గంధ రసాను భవంబు

జెందు పె

న్నిద్దపు గండుదేటి, ధరణీ సుత కౌగిలి పంజరంబునన్

ముద్దులు గుల్కు రాచిలుక, ముక్తినిధానమ, రామ, రాగదే,

. తద్దయు నేడు నాకడకు దాశరథీ కరుణాపయోనిధీ"***

భావము:..

పద్మ పుష్పములలోని తేనె మాధుర్యాన్ని అనుభవించే గండుతుమ్మెద లాగ, యోగశీలురైన భక్తుల హృదయాలలో ఆనదాన్ని అనుభవించే వాడవును, గూటియందు రామచిలుక లాగ సీతాదేవి కౌగిలిలో సొంపులు కులుకువాడవును, మోక్షమిచ్చువాడవును అగు ఓ శ్రీరామా, నేడు నావద్దకు వేగము రమ్మా ~ ఆత్యంతము నాదరికి రమ్మా!

వ్యాఖ్య:

గోపన్న పద్మానికి తుమ్మెదకు ~ అంటే ప్రేయసీ ప్తియులకు ఉండే సంబంధము తనకు శ్రీరామునికి కలుగాలని ~ గోదాదేవి వలె తాను తరించాలని కోరుతున్నాడు. శ్రీరాముడు

మోక్షమనే స్థానానికి ధనాగారము వంటివాడు. గోదమ్మ, సీతమ్మ పొందిన ఉన్నత స్థానాన్ని తానుకూడా అధిరోహించాలని మోక్షాన్ని పొందాలని మహోత్కంటతో ప్రార్థిస్తున్నాడు.

*** *కలియుగ మర్త్యకోటి నిను కన్గొనరాని విధంబొ, భక్త

వ*

*త్సలత వహింపవో చటులసాంద్ర విపద్ద శవార్ధి

గ్రుంకుచో*

*బిలచిన పల్కవింత మరపే నరులిట్లనరాదు గాక,

నీ*

*తలపున లేదె సీతచెర ~ దాశరథీ

కరుణాపయోనిధీ*

భావము:

ఓ దశరథరామా! నేను మిక్కిలి ఆపత్సముద్రములో మునుగుతూ నిన్ను ఎంత పిలిచినా మారు పలుకవేమి? కలియుగములో మానవులకు కనబడరాదని అనుకున్నావా? లేక, భక్తులపై నీకు వాత్సల్యము కలగడములేదా? ఈ విధముగా నన్ను మరచిపోవచ్చునా? నీకు మరపు అని

మావంటివారు చెప్పరాదు. కానీ సీతమ్మ చెరను మరువవుకదా? మేముకూడా అట్లే చెరలో ఉన్నప్పుడు పిలిచిన పలుకని నీ మరపు ఎక్కడిది?

వ్యాఖ్య:

శ్రీరామభక్తుడైన కవి ఈ పద్యములో ఆత్మ నివేదనాన్ని చేసుకుం టున్నాడు. భక్తుడు ఆపదనే సముద్రములో విలపిస్తూ ఉన్నాడు. ఎలుగెత్తి నిన్ను పిలచినా నీవు రాలేదు. అందుకే కాస్త నిష్టూరముగా పలుకుతున్నాడు. పూర్వము గజేంద్రుడు ఇలానే విలపిస్తే ~ *కలడందురు దీనులయెడ కలడందురుపరమయోగి గణముల పాలన్ ~ గలడందురన్ని దిశలను*
*గలడు గలండనెడువాడు గలడో లేడో* అని సందేహించినాడు.
కవిగారి
మనస్థ్వత్వము కూడా అలానే ఉంది. ఈ పద్యములో ~ *ఉన్నాడో లేడో భద్రాద్రియందు* అని సందేహాన్ని వ్యక్తము చేస్తున్నాడు.

*విశిష్టాద్వైత భక్తులు చెప్పేదేమిటంటే  అనన్య శరణాగతి చేస్తే భగవంతుడు పూర్వయుగాలలోల లాగా కంటికి కనిపించడు ~  ఆయన అర్చామూర్తులనే సాక్షాన్మూర్తులుగా గ్రహించాలి అని అంటారు.*

*జనవర మీ కథాళి వినసైపక కర్ణములందు ఘంటికా*
*నినద వినోదముల్ సలుపు నీచునకున్ వరమిచ్చినావు ని*
*న్ననయము నమ్మి కొల్చిన మహాత్ములకేమి యొసంగెదో సనం*
*దనసుత మామొసంగుమయ దాశరథీ కరుణాపయోనిధీ*

భావము:

ఓ దశరథరామా! మీ కథలను వినడానికి సహించక తన చెవుల్లో ఘంటల ధ్వని యొక్క వేడుకలను సలుపు అల్పునికి,  అధమునికి కోరిన వరమును నీవు ఇచ్చినావు. ఎల్లప్పుడూ నిన్ను నమ్మి సేవించువారికి ఏమి ప్రసాదిస్తావో,

సనందనుడనే ఋషిచేత కొనియాడబడినవాడా ~  వారికి ఇచ్చినట్లే మాకునూ ప్రసాదించవా?

వ్యాఖ్య:

ఇందులో కవి రాముని ఔదార్యాన్ని విని తరించేవారు చాలామంది ఉన్నారని ~కొందరు అల్పబుద్ధి కలవారు నీ కథలను వినడానికి ఇష్టపడరనీ చెబుతున్నారు.  విజ్ఞులు ఆయనను నిర్హేతుక జాయమాన కరుణా కటాక్షము కలవాడని కొనియడుతారు. నీ నామముచ్చరించనివారు పతితులే. ఎప్పుడూ విష్ణుమూర్తిని ధ్యానించి భజించిన ప్రహ్లాద నారద పరాశర పుండరీకాదులకు మోక్షాన్ని ఇచ్చిన వాడవు నీవు. అందుకే నీకు *పతితపావన* అనే బిరుదు సార్థకమైనదని కవి చెబుతూ తన రాముణ్ణి ప్రార్థిస్తున్నాడు.

ఉ: పాపములొందువేళ రణపన్నగ భూత భయజ్వరాదులం

దాపదనొందువేళ,  భరతాగ్రజ,  మిమ్ము

భజించువారికిం

*బ్రాపుగ నీవు దమ్ముడిరు ప్రక్కియలం జని తద్విపత్తి

సం

తాపము మాన్పి కాతురట, దాశరథీ

కరుణాపయోనిధీ

భావము:

ఓ దశరథరామా! ఓ భరతుని అన్న అయిన

శ్రీరామా! పాపములు

పొందునపుడు, యుద్ధము, సర్పములు, భూతములు, జ్వరములు మొదలైన వాని చేత ఆపద కలిగినప్పుడు నిన్ను సేవించేవారిని, కొలిచేవారిని సహాయము చేయబోయి, నీవు నీ తమ్ముడైన లక్ష్మణుడునూ రెండు ప్రక్కల నిలిచి వారి ఆపదలను పోగొట్టి రక్షింతువని లోకులు చెప్పుతారు. కాబట్టీ నిన్నే సేవించే నన్ను

కాపాడవా?

వ్యాఖ్య:

శ్రీరాముడు ఆపద్భాంధవుడని కవి భావన ~ ఆపద వచ్చినపుడు ~ నీవే దిక్కు అని వేడుకుంటే భగవంతుడు తప్పక వచ్చి కాపాడుతాడు. గజేంద్రుని, ద్రౌపదినీ కాపాడలేదా? విభీషణుడు శరణాగతి చేస్తే కాపాడలేదా? శ్రీరాముని నిర్హేతుక జాయమాన కరుణా కటాక్షము గురించి రామాయణములో కొన్ని ఘట్టాలున్నాయి.

ఆపదామప హర్తారం దాతారం సర్వసంపదామ్
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్

అని ప్రార్థిస్తే రక్షణ దొరుకుతుంది. ఈ విధముగా ఎవరికి ఏ ఆపద కలిగినా శ్రీరాముడు తన సోదరుడితో వచ్చి వారిని ఆ ఆపదనుండీ కాపాడుతాడు అని కవి ఈ పద్యములో వ్రాసినాడు.

*చ: అగణిత జన్మ కర్మ దురితాంబుధిలో బహుదుఃఖ వీచికల్*
*దెగిపడ నీదలేక జగతీధవ నీ పదభక్తి నావచే*
*దగిలి తరింప గోరితి బదంపడి నాదు భయంబు మాన్పవే*

*తగదని చిత్తమందిిడక దాశరథీ కరుణాపయోనిధీ*

భావము:

ఓ లోకనాథా! ఓ రఘురామా! లెక్కింపరాని జన్మములందలి కర్మపరంపరల చేత, కలిగిన పాపాలు సముద్రములాగా అపారముగా ఉన్నాయి. దానివల్ల అనేక దుఃఖాలు కెరటాలలా వచ్చి పడుతున్నాయి. వాటిని నాయంతట నేను నిర్మూలించుకోవడము సాధ్యము కాదు. అందుకే నీ పాదముల భక్తి కలిగి దానిని ఒక ఓడలాగా చేసుకుని ఈదరాని సముద్రాన్ని ఓడచే సులభముగా దాటినట్లు నా పాపాలను తేలికగా పోగొట్టుకొన తలచాను. నా ఈ సంకల్పాన్ని నీవు తగినది కాదని నిరాకరించక ~ అనగా స్వీకరించి నా వెరపునూ, భయాన్ని నిర్మూలించుమా రామా?

వ్యాఖ్య:

జన్మలో అనేక కర్మలు చేయవలసి వస్తుంది ~ దానివల్ల అనేక పాపాలు వస్తాయి ~ దేవుని సహాయము లేకుండా

ఎవరూ ఆ పాపాల సముద్రాన్ని దాటలేరు. అందుకే ఒక ఓడ కావాలి. భగవంతుణ్ణి చేరడానికి జ్ఞాన మార్గము కంటే, కర్మ మార్గము కంటే భక్తి మార్గమే సులభంసిందని గోపన్న ప్రతిపాదిస్థూ ఉన్నాడు. ఇక్కడ పరమాత్మ మీద భక్తి ఉపమేయం, ఓడ ఉపమానం.

*ఉ: నేనొరించు పాప్స్మలనేకములైనను, నాదు జిహ్వాకున్*
*బానకమయ్యె మీ పరమ పావన నామమి దొంటి చిల్క 'రా*
*మా, నన్ను గావూ, మన్న తుదిమాటకు సద్గతి జెందె గావునన్*
*దాని ధరింప గోరెదను దాశరథీ కరుణాపయోనిధీ*

భావము:

ఓ దశరథ రామా! నేను అనేక పాపాలను చేస్తున్నవాడను, చేసినవాడను. ఇట్టి పాపాత్ముడనైననూ నీ దివ్యనామాన్ని ఉచ్చరించడము నా నాలుకకు పానకం లాగా రుచికరంగా ఉంది ~ అంటే ఆమోదయోగ్యముగా ఉంది. మునుపు ఒక చిలుక "రామా! నన్ను కాపాడుము" అని ఒక్క

సారి అనగానే మోక్షమిచ్చావు కదా! నీలం నామము అటువంటి స్థితిని ప్రసాదిస్తుంది కాబట్టీ నేని నీ నామాన్ని చాలా రుచిగా పఠించి మోక్షాన్ని పొందుతాను.

వ్యాఖ్య:

భక్తులెవరైనా వారి జీవితములో ఎప్పుడో ఒకప్పుడు తప్పులు చేయకపోరు ~ తమ తప్పులను అంగీకరించి ఆ దోషజాలము నుండీ బయట పడడమే కర్తవ్యము. దోషాన్వితులు రామనామ స్మరణ చేసి పాప పాప పరిహారాన్ని పొందాలని కవి ఈ పద్యములో సూచిస్తున్నాడు. ఒకసారి యముడు **మృత్యుకాలే ద్విజశ్రేష్ట రామేతి నామ యః* *స్మరేత్ స పాపాత్మాపి పరమం మోక్ష మాప్నోతి జైమినే*

~ అంటే~

*మృత్యుసమయములో రామనామ స్మరణ చేసిన వాడు ఎంత పాపాత్ముడైనా మోక్షపదవిని పొందుతాడు* ~ రామనామము సమస్త అమంగళాలను అణచి మనోభీష్టాలను నెరవేర్చి మోక్షాన్ని ప్రసాదిస్తుంది.

*చ: పరధనముల్ హరించి,  పరభామల నంటి, పరాన్నమబ్బినన్*

*మురిపముకాని,  మీదనగు మోసమెరుంగదు మానసంబు,  దు*

*స్తరమిది,  కాల కింకర గదాహతి పాల్పడనీక, మమ్ము నే*

*తరి దరిజేర్చి కాచెదవొ?  దాశరథీ కరుణాపయోనిధీ*

*భావము*

ఓ దశరథరామా! పరుల ధనాన్ని దొంగిలించడము, పరస్త్రీలతో సంపర్కము చేయడమూ,   ఇతరులు కష్టపడి సంపాదించిన ఆహారాన్ని తినడమూ,  మొదట సుఖముగా ఉండినప్పటికీ,  తరువాత నరకాన్ని కలిగిస్తుంది ~ యమదూతల గదాహతులకు గురిచేస్తుంది. ఇది మనస్సుకు తెలియదు ~  మనస్సును జయించడం కష్టం కాబట్టీ మనస్సు ప్రేరేపించిన దారిలో వెళ్ళి నరకములో పడకుండా ఉండేటట్లు

మమ్ము ఎప్పుడు కడతేర్చి కాపాడుతావో? తప్పక ఆ శ్రీరాముడు కాపాడుతాడని కవి భావన!

*వ్యాఖ్య*

అరిషడ్వర్గాలకు లోనైనవాడు చేసే దుశ్చర్యలను కవి చెబుతున్నాడు. అజ్ఞానముతో మానవుడు అరిషడ్వర్గాలకు లోబడి పాపాలు చేసినప్పటికీ దానికి ప్రాయశ్చిత్తము ఉంది. పశ్చాప్తము పొంది భక్తి మార్గము వహించి భగవంతుని భజన చేసి మన్నింపుమని ఆర్థితో ప్రార్థిస్తే శరణాగతి చేస్తే ఆ పాపాలను నశింపజేస్తాడు, ఘోరనరకము నుండీ కపాడి తీరుతాడు అని కవి ఉధ్బోధిస్తూన్నాడు ఈ పద్యములో.

*ఉ: చేసితి ఘోరకృత్యములు, చేసితి భాగవతాపచారముల్*

*చేసితి నన్య దైవములజేరి భజించినవారి పొందు నే*

*జేసిన నేరముల్ దలచి చిక్కులు బెట్టకుమయ్య, యయ్య, నీ*

*దాసుడనయ్య భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ*

భావము

~ ఓ దశరథ రామా! నేను భయంకరమైన పనులు చేసినాను. నీ భక్తులకు అపచారాలను చేసినాను ~ దోషాలను చేసినాను. విష్ణుమూర్తికి భిన్నమైన దైవములను కొలుచువారితో సహవాసం చేసినాను. నా తప్పులను పరిగణించి నన్ను సంకటములో పెట్టవద్దు ~ నేను నీకు సేవ చేసే దాసుడను ~ నన్ను మన్నించుమా శ్రీ రామచంద్రా!

*వ్యాఖ్య:*

భాగవతులు అంటే భగవంతుని సేవించేవారు. విష్ణువును కొలిచేవారు. వీరు సాత్వికులు. ఇతరులకు హాని చెయ్యరు. వీరికి హాని చేయడమే భాగవతాపచారము. విష్ణు భక్తులు విష్ణువును తప్ప మరే ఇతర దైవాలను సేవించరు. ఇతర దైవాలను కొలిచేవారి సహవాసము చెయ్యరు. "నీవే తప్ప ఇతః పరంబెరుగ" అని భావించడమే విష్ణు భక్తుల లక్షణము. అలాంటప్పుడు ఇతర దైవాలను కొలిచేవారితో సహవాసము చేసి దోషము చేసినాను. కనుక శ్రీరాముని ఆశ్రయించి శరణాగతి చేస్తే ఆ దోషాలన్ని తొలగిపోతాయని కవి విన్నవిస్తున్నాడీ

పద్యములో. ఇలా శరణు కోరడము వైష్ణవులు నైచ్యాను సంధానమని అంటారు.

*పరుల ధనంబు జూచి, పరభామల జూచి, హరింప గోరుమ*

*ద్గురుతరమానసంబనెడి దొంగను బట్టి నిరూఢ దాస్య వి*
*స్ఫురిత వివేక పాశముల జుట్టి, భవచ్చరణంబనే మరు*
*త్తరువున గట్టి వేయగదె దాశరథీ కరుణాపయోనిధీ*

*భాము*

~ ఇతరుల ద్రవ్యాన్ని ~ ఇతరుల స్త్రీలను ~ చూచినప్పుడు నా మనస్సు వాటిని అపహరించడానికి కోరుతుంది. కాబట్టీ నా మనస్సు దొంగ వంటిది. దానిని నీవు గట్టిగా పట్టుకుని, నీకు కైంకర్యము చేసే బుద్ధి అనే త్రాళ్ళతో నన్ను నీవు బంధించుము ~ నిగ్రహించుము. తరువాత నీ పాదాలు కల్పవృక్షములాంటివి కాబట్టీ వృక్షానికి కట్టివేయుము.

*వ్యాఖ్య*

మానవుని చంచల స్వభావాన్ని గురించి చెబుతున్నాడీ పద్యములో కవి. ఎక్కడైనా ధనము కనిపిస్తే దాన్ని తేరగా గ్రహించి సౌఖ్యాలను పొందాలని కోరుకుంటుంది మనస్సు. ఎక్కడైనా పరస్త్రీలు కనిపిస్తే వారిని అన్యాయముగా అనుభవించాలనే వాంచకు గురి అవుతాడు అజ్ఞాని అయిన మనిషి. దొంగలాగా
ప్రవర్తించే మనస్సును నిగ్రహించడానికి వివేకమనే త్రాడు కావాలి. శ్రీరామునికి దాస్యము చేస్తే ఆ త్రాడు దొరుకుతుంది.

విశిష్టాద్వైత సంప్రదాయములో ద్వయమంత్రముంది. వారి ప్రపత్తిలో ద్వయాను సంధానము ముఖ్యమైన భాగము. వారు ద్వయాను సంధానమును చేసి తనను తాను శ్రీమన్నారాయణుని శ్రీపాదాలనే కల్పవృక్షానికి బంధించుకొంటారు. శ్రీకులశేఖరాళ్వార్లు వారి ముకుందమాలలో ~

*ముకుంద మూర్ధ్నా ప్రణిపత్య యాచే భవన్త మేకాన్త మియన్త మర్థమ్*
*అవిస్మృతి స్త్వచ్చరణారవిందే భవే భవే మేస్తు భవత్ప్రసాదాత్*

ఇందులో ఆళ్వార్లు జన్మజన్మల్లో శ్రీమన్నారాయణుని పాద పద్మ యుగ్మము నందలి సంస్కృతిని కోరుచున్నారు. మనస్సును నిగ్రహించడానికి ఈ పద్ధతికంటే మరో మార్గమే లేదని సూచిస్తున్నారు. దానినే గోపన్న కవి ఈ పద్యములో చెబుతున్నాడు.

~~~(సేకరణ: పి. యల్. నరసింహాచార్య దాసన్)~~~
~~~